

- గ్రామ పంచాయతీ ఎన్నికలకు రిజర్వేషన్లు ఖరారు
- డ్రా పద్ధతిన కేటాయింపు
- అధికారికంగా వెల్లడించిన కలెక్టర్ రాహుల్ శర్మ
- జిల్లాలో 12 మండలాలు, 248 సర్పంచ్, 2,102 వార్డు స్థానాలు

పల్లెల్లో సందడి

కృష్ణకాలనీ, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పంచాయతీ ఎన్నికలకు రిజర్వేషన్లు ఖరారయ్యాయి. ఈ మేరకు కలెక్టర్ రాహుల్ శర్మ ఆదివారం సాయంత్రం వెల్లడించారు. జిల్లాలోని 12 మండలాల్లో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల రిజర్వేషన్లను డ్రా పద్ధతిన కేటాయించారు. జిల్లాలో 248 సర్పంచ్, 2102 వార్డు స్థానాలు ఉన్నాయి.

భూపాలపల్లి మండలంలో..

భూపాలపల్లి మండలంలోని గ్రామ పంచాయతీల రిజర్వేషన్లను అధికారులు డ్రా పద్ధతిన ఖరారు చేశారు. మండలంలో మొత్తంగా 26 గ్రామ పంచాయితీలు ఉన్నాయి. వీటిలో ఎస్టీ 5, ఎస్సీ 4, బీసీ 5, జనరల్ 12 రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. అముదాలపల్లి (జనరల్ ఉమెన్), ఆజాంనగర్ (బీసీ జనరల్), బావుసింగ్‌పల్లి (జనరల్ ఉమెన్), దీక్షకుంట (జనరల్ ఉమెన్), దూదేకులపల్లి (జనరల్), గొల్లబుద్దారం (జనరల్), గొర్లవీడు తండా (ఎస్టీ జనరల్), గొర్లవీడు (జనరల్ ఉమెన్), గుడాడ్‌పల్లి (బీసీ ఉమెన్), గుర్రంపేట (బీసీ జనరల్), కమలాపూర్ (ఎస్టీ జనరల్), కొంపెల్లి (ఎస్సీ జనరల్), కొంపల్లితండా (ఎస్టీ ఉమెన్), లంబాడితండా (బి) (జనరల్), లంబాడితండా (పి) (ఎస్టీ జనరల్), మోరంచపల్లి (జనరల్), నాగారం (ఎస్సీ ఉమెన్), నందిగామ (ఎస్టీ ఉమెన్), నేరేడుపల్లి (జనరల్), పంబాపూర్(బీసీ జనరల్), రాంపూర్ (జనరల్), శ్యాంనగర్ (జనరల్), సుబ్బక్కపల్లి (ఎస్సీ ఉమెన్), వజినెపల్లి (ఎస్సీ జనరల్)గా కేటాయించారు.

జిల్లాలో సర్పంచ్ స్థానాల రిజర్వేషన్లు ఇలా..

మండలం	పంచాయతీలు	ఎస్టీ	ఎస్సీ	బీసీ	జనరల్
భూపాలపల్లి	26	5	4	5	12
చిట్యాల	26	3	5	6	12
గణపురం	17	1	3	4	9
కాటారం	24	2	8	2	12
కొత్తపల్లిగోరి	16	1	3	4	8
మహదేవపూర్	18	2	4	0	12
మహముత్తారం	24	8	4	0	12
మల్హర్	15	2	3	3	7
మొగుళ్లపల్లి	26	0	6	7	13
పలిమెల	8	3	1	0	4
రేగొండ	23	1	4	6	12
టేకుమట్ల	25	0	6	6	13


● మహదేవపూర్ (ఆంధ్రజ్యోతి) : మహదేవపూర్ మండలంలో అంబటిపల్లి (బీసీ జనరల్), అన్నారం (ఎస్సీ జనరల్), బెలుగూర్ (బీసీ మహిళ), బొమ్మాపూర్ (బీసీ జనరల్), బ్రాహ్మణపల్లి (ఎస్సీ మహిళ), చంద్రుపల్లి (ఎస్టీ జనరల్), ఎడపల్లి (ఎస్సీ మహిళ), ఎలకేశ్వరం (ఎస్సీ జనరల్), ఎనకపల్లి (ఎస్టీ మహిళ), కాళేశ్వరం (బీసీ జనరల్), కుదురుపల్లి (ఎస్సీ జనరల్), మద్దులపల్లి (ఎస్సీ మహిళ), మహదేవపూర్ (బీసీ మహిళ), మెట్‌పల్లి (జనరల్ మహిళ), పలుగులు (ఎస్సీ మహిళ), పెద్దమ్మపేట (ఎస్టీ మహిళ), రాపల్లికోట (బీసీ జనరల్), సూరారం (ఎస్టీ మహిళ)గా నిర్ణయించారు. మొత్తం 18 గ్రామాలు ఉండగా 18 గ్రామాలకు రిజర్వేషన్లు ఖరారయ్యాయి.

● మహదేవపూర్ : మండలంలో 15 గ్రామపంచాయతీలు ఉండగా ఎస్టీ 2, ఎస్సీ 3, బీసీ 3, అన్‌రిజర్వుడ్ 7 స్థానాలకు డ్రా పద్ధతిలో అధికారులు రిజర్వేషన్లు ఖరారు చేశారు. అన్‌సాన్‌పల్లి (ఎస్టీ మహిళ), దుబ్బపేట (ఎస్టీ జనరల్), రుద్రారం (ఎస్సీ జనరల్), కొయ్యూర్ (ఎస్సీ మహిళ), తాడిచర్ల (ఎస్సీ జనరల్), నాచారం (బీసీ మహిళ), పెద్దతూండ్ల (బీసీ జనరల్), మల్లారం (బీసీ జనరల్), మల్లంపల్లి (జనరల్) ఎడ్లపలి (జనరల్), ఇప్పలపల్లి (జనరల్), చిన్నతూండ్ల (జనరల్), వల్లెంకుంట (జనరల్ మహిళ), (మిగతా 8వ పేజీలో)

- కాంగ్రెస్ అధిష్ఠానం ఝలక్‌తో అసంతృప్తి
- సామాజిక సమీకరణాల పేరుతో సీనియర్లకు దక్కని పగ్గాలు
- జిల్లా అధ్యక్ష పదవులకు అనూహ్యంగా ఎంపికైన నేతలు
- వరంగల్, జనగామ, మహబూబాబాద్ జిల్లా నేతల్లో అసంతృప్తి
- హనుమకొండ జిల్లాలో మూడు దశాబ్దాలుగా రెడ్డి సామాజిక వర్గానికే పీఠం
- భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో మంత్రులదే పైచేయి
- డీసీసీ అధ్యక్షుల నియామకంపై కాంగ్రెస్‌లో భిన్నాభిప్రాయాలు

ఆశలపై నీళ్లు

ఆశావహులకు దక్కని డీసీసీ అధ్యక్ష పదవులు



■ ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవులపై కన్నేసిన ఆశావహులకు అధిష్ఠానం ఝలక్ ఇచ్చింది. సామాజిక సమీకరణల పేరుతో ఊహించని వ్యక్తులకు పగ్గాలు అప్పగించింది. దీంతో పదవి ఆశించిన సీనియర్‌లు, గతంలో ఎమ్మెల్యే టికెట్లు త్యాగం చేసిన నేతల్లో అసంతృప్తి వ్యక్తం అవుతోంది. వరంగల్, జనగామ, మహబూబాబాద్ డీసీసీ అధ్యక్షుల నియామకం ఆశాహులకు ఝలక్ ఇవ్వగా, భూపాలపల్లి, ములుగు జిల్లాలో మాత్రం మంత్రులు తమ అనుచరులకు పీఠం దక్కించుకున్నారు.

ఇక మూడు దశాబ్దాలుగా హనుమకొండ డీసీసీ పదవి రెడ్డి సామాజిక వర్గాన్నే వరిస్తుండటం చర్చనీయాంశంగా మారింది. కాగా, సీనియర్ నేతలకు నామినేటెడ్ పోస్టులు దక్కక.. ఆశించిన పార్టీ పదవులు రాకపోవటంతో నైరాశ్యంలోకి వెళుతున్నారు.

ఆశ, నిరాశ..

డీసీసీ అధ్యక్ష పదవులపై ఎన్నో ఆశలు పెట్టుకున్న నేతలకు నిరాశే మిగిలింది. ప్రధానంగా హనుమకొండ జిల్లా అధ్యక్ష పదవిపై బీసీ, ఎస్సీ సామాజికవర్గం నేతలు భారీగా ఆశలు పెట్టుకున్నారు. సుమారు మూడు దశాబ్దాలుగా రెడ్డి సామాజికవర్గానికి చెందిన నేతలకే డీసీసీ పీఠం దక్కుతోంది. ఈ క్రమంలో ఈసారి బీసీలకు పదవి దక్కుతుందనే ఆశతో మార్క విజయ్‌కుమార్, ఈవీవీ శ్రీనివాస్‌రావు, కట్ల శ్రీనివాస్ తదితరులు డీసీసీ అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసుకున్నారు. అయితే అనూహ్యంగా అధిష్ఠానం ఈసారి కూడా రెడ్డి సామాజికవర్గానికి చెందిన కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డికి పదవిని కట్టబెట్టింది. దీంతో బీసీ సామాజిక వర్గం నేతలు నిరాశకు గురయ్యారు. అలాగే సీనియర్ నేత దొమ్మాటి సాంబయ్యకు సైతం డీసీసీ పీఠం దక్కుతుందనే ప్రచారం కూడా ఉత్తదేనని తేలిపోయింది. ఆయిల్‌ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డితో పాటు పింగిళి వెంకట్రామ నర్సింహారెడ్డి, బి.అశోక్‌రెడ్డి, తదితరులు హస్తం పగ్గాల కోసం చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయనే వ్యాఖ్యలు వినబడుతున్నాయి.

ఇక వరంగల్ డీసీసీ అధ్యక్ష పదవిని మరోసారి చేపట్టాలని ఆశించిన ఎర్రబెల్లి స్వర్ణకు కూడా అధిష్ఠానం ఝలక్ ఇచ్చింది. ఊహించని విధంగా కాంగ్రెస్ అధ్యక్ష పదవిని మైనారిటీ నేత ఆయూబ్‌ను వరించింది. మంత్రి కొండా సురేఖ సూచించిన గోపాల్ నవీన్‌రాజు, మీసాల ప్రకాష్‌ను కాదని అధిష్ఠానం అయూబ్ వైపు మొగ్గు చూపటం చర్చనీయాంశంగా మారింది.

జనగామ డీసీసీ పీఠం కూడా అనూహ్యంగా మాజీ జడ్పీ చైర్‌పర్సన్ ధన్వంతికి దక్కటం కాంగ్రెస్ నేతల్లో హాట్‌టాపిక్‌గా మారింది. జనగామ డీసీసీ ప్రెసిడెంట్ పదవి కోసం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అత్త ఝాన్సీరెడ్డి ప్రయత్నాలు చేశారు. జనగామ జిల్లా రాజకీయాలకే తాను పరిమితం అవుతానని, తనకు టీపీసీసీ ఉపాధ్యక్ష పదవి కంటే డీసీసీ ప్రెసిడెంట్

(మిగతా 7లో..)

అధ్యక్ష పీఠంపై ఆశతో..

కాంగ్రెస్ పార్టీ పదేళ్ల తరువాత అధికారంలోకి వచ్చింది. రేపోమాపో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలో జిల్లా అధ్యక్ష పదవులకు డిమాండ్ పెరిగింది. అధికారంలో ఉండటంతో అధికారుల వద్ద, ఎమ్మెల్యే, ఎంపీల వద్ద డీసీసీ ప్రెసిడెంట్ హోదాలో పలుకుబడి పెరుగుతుందని ఆశావహులు ఆశ పడ్డారు. ఈ నేపథ్యంలో ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షినటరాజన్ ఆదేశాలతో అక్టోబరు 11వతేదీ నుంచి 18వ తేదీ వరకు ఏఐసీసీ, టీపీసీసీ పరిశీలకులు ఉమ్మడి జిల్లాలో పర్యటించారు. డీసీసీ అధ్యక్ష పదవిని ఆశిస్తున్న నేతల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఉమ్మడి జిల్లా నుంచి 161 మంది అధ్యక్ష పదవిని ఆశిస్తు దరఖాస్తులు చేసుకున్నారు. అయితే జిల్లా నుంచి నలుగురు ఆశావహుల పేర్లను టీపీసీసీ అధిష్ఠానానికి పంపించింది. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ ఎన్నికలు రావటం డీసీసీల ప్రకటన కాస్తంత ఆలస్యమైంది. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు వస్తుండటంతో కాంగ్రెస్ అధిష్ఠానం డీసీసీ ప్రెసిడెంట్‌లను ఖరారు చేస్తూ శనివారం రాత్రి జాబితా విడుదల చేసింది. దీంతో డీసీసీ పీఠంపై ఎన్నో ఆశలు.. మరెన్నో కలలు కన్న నేతలకు అధిష్ఠానం సామాజిక సమీకరణల పేరుతో ఝలక్ ఇచ్చింది. దీంతో పార్టీ పదవిపై ఎంతో ఆశతో ఉన్న సీనియర్ నేతల ఉత్సాహంపై అధిష్ఠానం నీళ్లు చల్లిందనే చర్చ జరుగుతోంది.

ఎస్పీగా సంకీర్త్ బాధ్యతల స్వీకరణ



బాధ్యతలు చేపట్టిన ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

కృష్ణకాలనీ, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): నూతన ఎస్పీగా సిరిశెట్టి సంకీర్త్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఎస్పీ కార్యాలయానికి చేరుకున్న ఆయనకు పోలీసు అధికారులు స్వాగతం పలికి గౌరవ వందనం చేశారు. అనంతరం ఎస్పీ తన చాంబర్‌లో బాధ్యతలు తీసుకున్నారు. అదనపు ఎస్పీ నరేష్‌కుమార్‌తో పాటు ఆర్ఐ అడ్మిన్ రత్నం, ఇతర పోలీసు అధికారులు ఆయన్ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. గతంలో ఇక్కడ ఎస్పీగా పనిచేసిన కిరణ్‌ఖరే సౌత్ జోన్ డీసీపీగా బదిలీ అయిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఆయనకు జిల్లా పోలీసు అధికారులు ఘన వీడ్కోలు పలికి జ్ఞాపికలను అందించారు.

కొడుకును సూడక 35 ఏండ్లు దాటింది..

- నా నిరీక్షణకు తెరపడింది
- నాలుగు రోజుల్లో ఇంటికి వస్తానన్నాడు
- మావోయిస్టు నేత కొయ్యడ సాంబయ్య అలియాస్ ఆజాద్ తండ్రి సమ్మయ్య



ఆజాద్ రాక కోసం ఎదురుచూస్తున్న తండ్రి సమ్మయ్య, భార్య రూప

గోవిందరావుపేట, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): మావోయిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కొయ్యడ సాంబయ్య అలియాస్ ఆజాద్ అలియాస్ గోపన్న శనివారం డీజీపీ ఎదుట లొంగిపో యిన విషయం తెలిసిందే. ఆయన రాక కోసం తండ్రి సమ్మ య్య, భార్య నగరం రూప అలియాస్ సుజాత ఎదురుచూస్తున్నారు. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలోని మొద్దులగూడెంలో ఓ చిన్న పూరిగుడిసెలో దయనీ య స్థితిలో జీవనం సాగిస్తున్న ఆ కుటుంబాన్ని 'ఆంధ్రజ్యోతి' పలకరించింది. ఇన్నా ళ్లు పడ్డ ఆవేదనను వారు వెలిబుచ్చారు. తన కొడుకు పోలీసుల ముందు లొంగి పోయినట్లు తెలిసిందని సమ్మయ్య అన్నారు. మరో నాలుగు రోజుల్లో ఇంటికి తిరిగి వస్తానని ఫోన్‌లో ఓదార్చినట్లు చెప్పారు.

ఉద్యమ గీతాలకు ఆకర్షితుడై దళంలోకి..

కొయ్యడ సాంబయ్యకు చదువు అబ్బలేదు. చిన్నతనంలోనే ఓ ఆసామి వద్ద జీతం ఉన్నాడు. ఈ క్రమంలో గ్రామానికి వచ్చిపోయే నక్సలైట్లు పాడే ఉద్యమ గీతాలకు ఆకర్షితులయ్యాడు. ఇంట్లో ఎవరికీ చెప్పకుండానే దళంలో కలిసిపోయాడని సాంబయ్య తండ్రి సమ్మయ్య తెలిపాడు. 35 ఏళ్ల క్రితం ఇంట్లో నుంచి వెళ్లిపోయిన కొడుకు తిరిగిరాలేదని, కనీ సం తన గొంతు కూడా వినిపించలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. భూమి, జాగలు లేవని, కూలి పనులు చేసు కుంటూ పొట్టపోసుకుంటున్నానని అన్నాడు. తన ఎదురుచూపులకు తెరపడిందని, కొడుకును చూసుకుంటూ శేష జీవితం గడుపుతానని సమ్మయ్య పేర్కొన్నాడు.

దళంలోనే పెళ్లి చేసుకున్నాం : నగరం రూప

పార్టీ అనుమతితో దళంలోనే సాంబయ్యను పెళ్లి చేసుకున్నానని భార్య స్వరూప అలియాస్ సుజాత తెలిపారు. ఆరేళ్లుగా ఒంటరి జీవితం గడుపుతూ ఆయన కోసం ఎదురుచూస్తున్నానని అన్నారు. కొయ్యూరు మండలానికి చెందిన తాను 13ఏళ్ల వయసులో అజ్ఞాతంలోకి వెళ్లానని అన్నారు. ఆజా ద్‌తో పెళ్లి తర్వాత రెండేళ్ల కలిసి ఉన్నామని, ఆరోగ్యం క్షీణించడంతో బయటకు వచ్చానని చెప్పారు. 2019లో విజయవాడలో తనను పోలీసులు అరెస్టు చేసి చిత్ర హింసలకు గురిచేశారని అన్నారు. తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వాలు నాలుగేళ్లపాటు నిర్బంధించాయని, 2003లో విడుదల అయ్యానని తెలిపారు. సొంతూరికి వెళ్లకుండా భర్త ఊరైన మొద్దులగూడెం వచ్చానని, వృద్ధాప్యంలో ఒంటరిగా బతుకున్న మామ సమ్మయ్య ఆలనాపాలనా చూసుకుంటున్నానని ఆమె తెలిపారు. తాను మావోయిస్టు పార్టీలో యాక్షన్‌టీం కమాండర్‌గా కూడా పనిచేశానని చెప్పారు. ఎన్‌కౌంటర్లు, అరెస్టులతో ఉద్యమాన్ని అడ్డుకోవచ్చు కానీ పూర్తిగా నిర్మూలించడం సాధ్యం కాదని సుజాత అన్నారు. తన భర్త రాక కోసం ఎదురుచూస్తున్నానని ఆమె పేర్కొన్నారు.

మేడారంలో ముందస్తు మొక్కులు

వేలాది సంఖ్యలో తరలివచ్చిన భక్తజనం





వనదేవతలకు మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు

తాడ్వాయి, నవంబరు 23(ఆంధ్రజ్యో తి): ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం వనదేవతలు సమ్మక్క-సారలమ్మలను దర్శించుకొనేందుకు భక్తులు ఆదివారం భారీ సంఖ్యలో తరలివచ్చారు. మహాజాతర జరగనున్న నేపథ్యంలో ముందస్తు మొక్కులు చెల్లించుకున్నారు. ముందుగా జంపన్నవాగులో పుణ్యస్నానాలు ఆచరించారు. కల్యాణకట్టల్లో తలనీలాలు సమర్పించుకున్నారు. సమ్మక్క-సారలమ్మల నామస్మరణలతో ఎత్తు బంగారం మొసుకొని అమ్మవార్ల గద్దెలకు చేరుకున్నారు. దేవతల గద్దెల వద్ద పూజలు చేసి పూలు, పండ్లు, పసుపు, కుంకుమ, చీర, సారె, కొబ్బరికాయలు, యాటలతో మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం విడిది గృహాలు, అటవీ ప్రాంతాలు, గ్రామ పరిసర చెట్ల కింద వంటలు చేసుకొని వనదేవతలకు నైవేద్యాలు సమర్పించారు. అదేవిధంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి విందు బోజనాలు ఆరగించారు. సుమారు 20వేల మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నారని దేవస్థానం అధికారులు తెలిపారు.

తల్లుల గద్దెకు ఒకే దారి...

మేడారం సమ్మక్క- సారలమ్మల దేవస్థానం పునరుద్ధరణ పనుల్లో భాగంగా జరుగుతున్న అభివృద్ధి పనులతో వనదేవతల (మిగతా 8వ పేజీలో)

క్రికెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడి నియామకం



క్రికెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి

ములుగు టౌన్, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా చింతలపూడి భాస్కర్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరం గురువారెడ్డి ఆదివారం ఉత్తర్వులు జారిచేశారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గురువారెడ్డికి, రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ్ చందర్ రెడ్డి, నాయకులు జైపాల్ లకు కృతజ్ఞతలు తెలిపారు. క్రికెట్ క్రీడల అభివృద్ధికి కృషిచేసి, క్రీడాకారులను ప్రోత్సహిస్తానని అన్నారు.

మహిళా సంక్షేమానికి పెద్దపీట



మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే సత్యనారాయణరావు, కలెక్టర్ రాహుల్ శర్మ

- ఆడబిడ్డలకు నాణ్యమైన చీరలు అందిస్తున్నాం
- రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఆశీర్వదించాలి
- రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

కృష్ణకాలనీ, న వంబరు 23 (ఆంధ్రజ్యోతి): మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వ వేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూర్‌నగర్‌లో ఉన్న ఓ ఫంక్షన్ హాల్‌లో చీరెల పంపిణీ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు మంత్రి శ్రీధర్‌బాబు చీరలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతోందని అన్నారు. ఇది ప్రతిపక్షాలకు మింగుడు పడటం లేదని విమర్శించారు. మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని రద్దు చేయాలని జూబ్లీహిల్స్ ఎన్నిక సందర్భంగా డిమాండ్ చేశాయని మండిపడ్డారు. మహిళల పేరు మీదనే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామని మంత్రి తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గంలో ప్రభుత్వం 3,500 ఇళ్లు మంజూరు చేసిందన్నారు. అలాగే 200 యూనిట్ల విద్యుత్‌ను ఉచితంగా అందిస్తూ ఆర్థికంగా తోడ్పాటును అందిస్తున్నామన్నారు. ఆడబిడ్డలపై ఉన్న ప్రేమతో చీరల పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అత్యంత నాణ్యమైన చీరలను అందించి వారి సంక్షేమంపై ఉన్న చిత్తశుద్ధిని చాటుకున్నామని అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఆదరించిన (మిగతా 8వ పేజీలో)

సాధికారతే లక్ష్యంగా కాంగ్రెస్ పాలన

- మహిళలకు అండగా రేవంత్ సర్కారు
- స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క



జేడీ మల్లంపల్లిలో చీరలు పంపిణీ చేస్తున్న మంత్రి సీతక్క

ములుగు రూరల్, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో మహిళా సాధికారతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. జేడీ మల్లంపల్లి మండలంలో ఆదివారం పర్యటించిన ఆమె జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగా కల్యాణి, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్‌రెడ్డితో ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. మహిళా స్వయం సహాయక సంఘాల 2,550 సభ్యులకు చీరలను అందించారు. ఈ సందర్భంగా సీతక్క మంత్రి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి తెలంగాణ మహిళలకు అధిక ప్రాధాన్యమిస్తూ బ్యాంకు లింకేజీ ద్వారా వడ్డీలేని రుణాలను అందిస్తున్నామని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆడబిడ్డల అభ్యున్నతికి రేవంత్ సర్కారు పాటుపడుతోందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నారని అన్నారు. ఇటీవల మండలంలోని పంక్చర్ షాపు యజమాని కూతురు అల్లెపు మౌనిక గ్రూప్ -1 ఫలితాల్లో డీఎస్పీగా ఉద్యోగం సాధించిందని, అలాగే అనేక మంది పోలీసు, టీచర్ ఉద్యోగాలకు కూడా ఎంపికయ్యారని తెలిపారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని యువత కష్టపడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. వ్యాపార రంగాల్లో పురుషులకు దీటుగా మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలని అన్నారు. అనంతరం మండలంలోని 210 మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా రూ. 26 కోట్ల చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో శ్రీనివాసరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ల్యాదె శ్యాంరావు, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


పలు పార్టీల నాయకుల మధ్య డ్రాలు తీస్తున్న అధికారులు

జీపీ వార్డు సభ్యుల రిజర్వేషన్ల డ్రా

దంతాలపల్లి, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం ఎంపీడీవో విజయ ఆధ్వర్యంలో వార్డు సభ్యుల రిజర్వేషన్లను డ్రాను తీశారు. ఈ సందర్భంగా మండలంలోని పలు పార్టీ నాయకుల ఆధ్వర్యంలో గ్రామాల వారిగా డ్రాలను తీస్తూ ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. దంతాలపల్లి మండలంలోని 18 గ్రామపంచాయతీలకు గాను మొత్తం 166 వార్డులు ఉన్నాయన్నారు. మండలంలోని లక్ష్మీపురానికి 6 వార్డులుండగా మండలంలో మేజర్ గ్రామంగా పెద్దముప్పారంలో 14 వార్డులు ఉన్నాయన్నారు. వీటికి సంబంధించిన రిజర్వేషన్ల ప్రక్రియను ఆదివారం పూర్తి చేసి డివిజనల్ రెవెన్యూ అధికారికి పంపామన్నారు. మండలంలోని 18జీపీలకు సర్పంచుల రిజర్వేషన్, వార్డుల రిజర్వేషన్లను ఆర్డీవో, కలెక్టర్ ఆమోదం తరువాత అధికారికంగా ప్రకటించనున్నట్లు ఎంపీడీవో విజయ పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ అమలు రావడంతో గ్రామాల్లో పని చేస్తున్న పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో మహ్మద్ అప్సరపాషా, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఇతర అధికారుల పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు అర్హత పరీక్ష కష్టాలు

- టీచర్లలో టెట్ టెన్షన్
- ఓ వైపు విద్యార్థులకు పాఠాలు మరోవైపు టెట్ ప్రిపరేషన్

తొర్రూరు, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష టెన్షన్ పట్టుకుంది. టీచర్ ఉద్యోగం వచ్చిందంటే చాలు ఇక జీవితంలో కాలుమీద కాలేసుకుని హాయిగా బతికేయవచ్చని అనుకునే వారు చాలామంది. ఉదయం స్కూలుకు వెళ్లి సాయంత్రం ఇంటికి వచ్చి హాయిగా జీవితాన్ని గడిపేయవచ్చనే భావన చాలా మంది ప్రజల్లో నాటుకుపోయింది. ఇక సెలవుల సంగతి తెలిసిందే. ఆదివారంతో సహా పండుగలు, చావులు, బతుకులు, రాస్తారోకోలకు కూడా ప్రభుత్వ పాఠశాలలకు సెలవులే. దీంతో ప్రతి ఒక్కరికీ టీచర్ ఉద్యోగం కళగానే ఉంటుంది. ఇటీవల సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుతో సమీకరణాలు మారనున్నాయనే భయం ఉపాధ్యాయుల్లో ఉంది. ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు అర్హత పరీక్ష (టెట్) పాస్ అవాల్సిందేనని సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును మెజార్టీ ఉపాధ్యాయ సంఘాలు వ్యతిరేకిస్తున్నాయి. ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరుతున్నాయి. నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ (ఎన్‌సీటీఈ) విడుదల చేసిన మార్గదర్శ కాల ప్రకారం టెట్ అర్హత పరీక్ష తప్పని సరి అనడంతో ఉపాధ్యాయుల్లో ఆందోళన నెలకొంది.

జిల్లాలో ఉపాధ్యాయులు

సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులు విధుల్లో కొనసాగాలన్నా, పదోన్నతిపొందాలన్నా విధుల్లో కొనసాగాలన్నా టెట్ ఉత్తీర్ణతకు


నెల్లికుదురు మండలం మునిగలవీడులో పాఠాలు బోధిస్తున్న ఉపాధ్యాయుడు

రెండేళ్ల గడువు విధించడంతో ఆందోళనకు గురి చేస్తుంది. 2012 డీఎస్సీ ద్వారా ఎంపి కైన వారు టెట్ అర్హత కలిగి ఉన్నారు. అంతకు ముం దు బీఈడీ పరీక్ష రాసి ఉద్యోగంలో చేరిన వారికి టెట్ లేకపోవడంతో వారిని అయోమయంలో పడేసింది. ఉద్యోగ విరమణకు దగ్గర ఉన్న పదోన్నతి పొందాలనే టీచర్లకు ఇది నిరాశకు గురిచేస్తుంది. సుప్రీం కోర్టు తీర్పు ఎన్‌సీటీఈ మార్గదర్శకాల అమలుపై ప్రభుత్వం ఇంకా స్పష్టత ఇవ్వలేదని ఉపాధ్యాయ సంఘాలు అంటున్నాయి.

తమిళనాడు, కేరళ మాదిరిగా తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టులో రివ్యూ పిటిషన్ వేయాలని సంఘాలు కోరుతున్నాయి. జిల్లాలో సుమారు 3896మంది ఉపాధ్యాయులు ఉండగా వీరిలో 2500మంది ఉపాధ్యాయులు టెట్ రాయాల్సిన వారే ఉన్నట్లు అధికారుల అంచనాలు. వీరిలో 1300 మంది మాత్రమే టెట్ అర్హత సాధించారని మిగతా వారు టెట్ పరీక్ష రాసి తమ భవిష్యత్‌ను పరీక్షించుకోనున్నారు.

అర్హత సాధించాలి

విద్యాహక్కు చట్టం ప్రకారం 2010 టెట్ అమలులోకి వస్తే ఎస్‌జీటీలకు టెట్ పేపర్ 1, స్కూల్ అసిస్టెంట్లకు పేపర్ 2రాయాలి. 2010కంటే ముందు నియ మితులైన ఉపాధ్యాయులందరూ టెట్ అర్హత పరీక్ష రాయాల్సిఉంటుంది. 2030 సెప్టెంబర్ 30 లోపు ఉద్యోగ విరమణ చేసేవారు రాయాల్సిన అవసరంలేదు. ఐదేళ్లలో ప్రమోషన్ పొందాలంటే టెట్ పరీక్ష తప్పనిసరి. రెండేళ్లలో టెట్ అర్హత సాధించాల్సి ఉంటుంది.

ఇన్‌సర్వీస్ టీచర్లకు మినహాయింపు ఇవ్వాలి

ఎ.మురళీకృష్ణ, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు



టెట్ క్వాలిఫై కావాలనే నిబంధన నుంచి ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలి. 25ఏళ్లుగా పనిచేసిన ఉపాధ్యాయులు ఇటు పాఠాలు విద్యార్థులకుబోధిస్తూ టెట్‌కు ప్రిపేర్ కావాలన్న పరిస్థితి చాలా మంది ఉపాధ్యాయులను ఆందోళనకు గురి చేస్తుంది. కొంతమంది దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నారు. ప్రస్తుతం బోధిస్తున్న సబ్జెక్టులకు సంబంధం లేకుండా ప్రశ్నాపత్రాలు ఉంటున్నాయి. 2010కంటే ముందు ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి.

20ఏళ్ల సర్వీసు దాటినవారికి టెట్ సరికాదు

కె.సుధాకరాచారి, ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి



20ఏళ్ల పైబడిన ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న టీచర్లకు టెట్ పరీక్ష తప్పని సరి చేయడం సరికాదు. ఒకవేళ నిర్ణయం తీసుకుంటే సంబంధిత సబ్జెక్టుల్లో పరీక్షలు రాయమనడం సరికాదు. ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి. ఉపాధ్యాయుల్లో ఇంక్రిమెంట్‌లు, ప్రమోషన్లు రావనే భయాందోళనకు గురి అవుతున్నారు. నియామక సమయంలో టెట్ విధానం లేకపోయినా ఇప్పుడు మార్గదర్శకాలు మార్చడం సరికాదు. టెట్ నిబంధనలు మినహాయించుకోవాలి.

చేప పిల్లల పంపిణీలో అనేక అక్రమాలు


మాట్లాడుతున్న శ్రీనివాస్

మరిపెడ, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): మహబూబాబాద్ జిల్లాలో చేప పిల్లల పంపిణీలో అనేక అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని, కారకుడైన జిల్లా మత్స్యశాఖ అధికారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొడుగు శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన ఆ సంఘ బాధ్యులతో కలిసి మరిపెడ విశ్రాంతి భవన్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లా డారు. జిల్లాలోని జయ్యారం, చిన్నగూడూరులోని చెరువులలో పంపిణీ చేసే చేపపిల్లలను మత్స్యకారులం పరిశీలించగా అనేక అవకతవకలు కనిపించా యన్నారు. ఈ విషయాన్ని వీడియో, ఆడియోలను రాష్ట్ర మత్స్యశాఖ అధికారులకు పంపామన్నారు. వరంగల్ జిల్లా మత్స్యశాఖ అధికారి తిరస్క రించిన చేప పిల్లలను ఖమ్మంలో డంప్ చేసి తిరిగి అదే చేప పిల్లలను మహబూబాబాద్ జిల్లాలోని పలు చెరువులు, కుంటలకు సరఫరా చేసినట్లు పేర్కొన్నారు. విజిలెన్స్ అధికారులతో సమగ్ర విచారణ జరిపి, అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. లేనట్లయితే తమ సంఘం ఆధ్వర్యాన ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో ఆ సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి దుండి వెంకటేశ్వర్లు, ముదిరాజ్ సాంస్కృత విభాగం జిల్లా కన్వీనర్ పిడుగు వెంకన్న, మాజీ సర్పంచ్ దుస్స నర్సయ్య ఉన్నారు.

గీతన్నల రణభేరిని విజయవంతం చేయాలి

పెద్దవంగర, నవంబర్ 23 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 28న సూర్యపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన గీతన్నల రణభేరి మహాసభను విజయ వంతం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు అనపురం చంద్ర మౌళిగౌడ్ అన్నారు. అదివారం మండల కేంద్రంలో కల్లుగీత కార్మిక సంఘం నాయకులతో కలిసి గీతన్నల రణభేరి మహసభ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎరుకలి సమ్మయ్యగౌడ్, బండి లచ్చయ్యగౌడ్, మల్లయ్యగౌడ్, కుమార్‌గౌడ్, మహేష్‌గౌడ్, చరణ్‌గౌడ్ పాల్గొన్నారు.

ఘనంగా సాయిబాబా జయంతి ఉత్సవాలు

దంతాలపల్లి, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాయలంలో ఆదివారం సాయిబాబా (పుట్టపర్తి సాయిబాబా) 99వ జయంతి వేడుకలను ఘనంగా జరుపకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో విజయ ఆధ్వర్యంలో సాయిబాబా చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీవో మహ్మద్ అప్సరపాషా, పంచాయతీ కార్యదర్శులు నాగర్జున, మల్లికార్జున్, ఏశబోయిన వెంకన్న, మమతశ్రీ, భూలక్ష్మి, సృజన పాల్గొన్నారు.

రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్మొద్దు

దంతాలపల్లి, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు గ్రామాల్లో విక్రయించొద్దని పీఏసీఎస్ చైర్మన్ సంపెట రాముగౌడ్ అన్నారు. ఆదివారం ఆయన మండల కేంద్రంలోని పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఇటీవల ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అకస్మికం గా పరిశీలించి మాట్లాడారు. కొనుగోలు చేసిన ధాన్యానికి ప్రభుత్వం వారంలోగా తమతమ బ్యాంకుఖాతాలో డబ్బు జమ చేస్తుందన్నారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలయ్యాకే ఎన్నికలు నిర్వహించాలి

తొర్రూరు, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లతో కలిపి ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర మేధావుల ఫోరం కార్యదర్శి డాక్టర్ కూరపాటి రమేశ్ అన్నారు. ఆదివారం తొర్రూరులో జరిగిన సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెసు ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వ నిధులు వెనుకకు వెలుతాయనే సాకుతో సర్పంచ్ ఎన్నికలు నిర్వహిస్తున్నారని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కూరపాటి రాధిక, చందా మల్లయ్య, బీసీ నాయకులు తదితరులు ఉన్నారు.

సర్పంచ్‌ల రిజర్వేషన్లు ఖరారు

తొర్రూరు, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): సర్పంచ్‌ల రిజర్వేషన్ల వివరాలను అధికారులు ఆదివారం ప్రకటించారు. తొర్రూరు మండలంలో 31 గ్రామ పంచాయతీలు ఉండగా, ఎస్టీ 11, ఎస్సీ 6, బీసీ 3, జనరల్ 11 స్థానాలకు అధికారులు డ్రా పద్ధతిన కేటాయించారు. ఎస్టీ మహిళకు అమర్‌సింగ్‌తండా, దుబ్బతండా, కొమ్మనపల్లితండా, బొజ్యతండా, వెంకటాపురం, ఎస్టీ జనరల్‌కు హచ్చుతండా, జీకే తండా, ఎస్‌వీకే తండా, పెద్ద మంగ్యా తండా, ఈదులకుంట తండా, ఎస్సీ మహిళకు గుర్తూరు, కిష్టాపురం, చింతలపల్లి, ఎస్సీ జనరల్‌కు చర్లపాలెం, నాంచారిమడూరు, వెలికట్ట, జనరల్ మహిళకు జమస్థాన్‌పురం, అమ్మాపురం, పోలెపల్లి, కంఠాయపాలెం, గోపాలగిర్లి, జనరల్‌గా సోమారం కర్కాల, మడిపల్లి, పత్తెపురం, చికటాయపాలెం, గుడిబండాతండా, బీసీ మహిళకు హరి పిరాల, బీసీ జనరల్‌కు ఖానాపురం, మాటెడు గ్రామ పంచాయతీల రిజర్వేషన్లు కేటాయించారు. మండల పరిషత్ కార్యాలయంలో వార్డుల రిజర్వేషన్లు ప్రకటించారు.

- **మరిపెడ మండలంలో..**

మరిపెడ (ఆంధ్రజ్యోతి) : మరిపెడ మండలంలోని 48 జీపీలకు సర్పంచుల రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. 100 శాతం గిరిజనులు ఉన్న అజ్మీరాతండా, భూక్యాతండా, బురికితండా, చింతలగడ్డతండా, దంటకుంటతండా, లచ్యాతండా, లూనవత్‌తండా, పాంబండతండా, రేఖ్యాతండా, సోమ్లాతండాలను ఎస్టీ ఉమెన్‌కు రిజర్వు కాగా, బాల్యతండా, బోట్యాతండా, డీఎస్ఆర్ జెండాల తండా, కోట్యాతండా, లక్ష్మాతండా, మూలమర్రితండా, రూప్‌సింగ్‌తండా, వాల్యతండా, యలమంచలితండా జీపీలను ఎస్టీ అన్‌రిజర్వ్‌కు కేటాయించారు. అన్ని కులాలతో ఉన్న ఎల్లారిగూడెం, గిరిపురం, బీచ్‌రాజ్‌పల్లి ఎస్టీ ఉమెన్‌కు, అబ్బాయిపాలెం, ఎడ్జర్ల, బాబోజిగూడెం, గుండెపూడి, తండాధర్మారం ఎస్టీ అన్‌రిజర్వ్‌లకు కేటాయించారు. ఉల్లెపల్లి, బుర్హాన్‌పురం, పురుషోత్తమాయగూడెం ఎస్సీ ఉమెన్‌కు, తానంచర్ల, వీరారం, తాళ్లూకల్ ఎస్సీ అన్‌రిజర్వ్‌కు కేటాయించారు. ఆనేపురం, గాలివారిగూడెం, భాల్నిధర్మారం, ఎల్లంపేట, అమ్మనాయక్‌తండా, స్టేజీతండా, వెంకట్యాతండా జనరల్ ఉమెన్, వెంకంపాడు, రాంపురం, చిల్లంచర్ల, అజ్మీరాతండా, నీలికుర్తి, ధరావత్‌తండా, గుర్రప్పతండా, నేతవత్‌తండాలను జనరల్ మెన్/ఉమెన్‌కు వర్తింప చేశారు. కాగా బీసీలకు ఈ మండలంలో ఒక్క రిజర్వేషన్ దక్కకపోవడంతో విమర్శలు వినిపిస్తున్నాయి. 396 వార్డులకు మరిపెడ ఎంపీడీవో ఆఫీస్‌లో ఆఫీసులో రిజర్వేషన్లను కేటాయించారు.

- **చిన్నగూడూరు మండలంలో ..**

చిన్నగూడూరు మండలంలోని 11జీపీలకు రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి. చిన్నగూడూరు బీసీ జనరల్, జయ్యారం, గుండంరాజ్‌పల్లి, ఉగ్గంపల్లి జనరల్ మెన్/ఉమెన్, మంగోలిగూడెం, పగిడిపల్లి జీపీలను జనరల్ మహిళలకు కేటాయించారు. ఎస్టీ జనరల్ మేఘ్యాతండా, విస్సంపల్లి, ఎస్టీ మహిళలకు మంచ్యాతండా, తుమ్మలచెర్వు తండా జీపీలను, మన్నెగూడెం ఎస్సీ జనరల్‌కు కేటాయించారు. 96వార్డులకు స్థానిక మండల్ పరిషత్‌లో డ్రా పద్ధతిన రిజర్వేన్లు కేటాయించారు.

- **పెద్దవంగర మండలంలో..**

పెద్దవంగర (ఆంధ్రజ్యోతి) : మండ లంలోని 26 గ్రామ పంచాయతీల స్థానిక ఎన్నికల రిజర్వేషన్లు అదివారం ఖరారు చేశారు. జనరల్ మహిళకు పెద్దవంగర, చిన్నవంగర, ఉప్పర గూడెం, జనరల్‌కు అవుతాపురం, కొరిపెల్లి, పోచారం, ఎస్సీ మహిళకు చిట్యాల, ఎస్సీ జనరల్‌కు వడ్డెకొత్తపల్లి, పోచంపల్లి, బీసీ మహిళకు గంట్లకుంట, బీసీ జనరల్‌కు కాన్వాయిగూడెం, బొమ్మకల్, ఎస్టీ మహిళకు వంపుతండా, మోత్యతండా, పడమటితండా, బొత్తలతండా, రెడ్డికుంట తండా, రామోజీతండా, ఎస్టీ జనరల్‌కు ఎల్బీతండా, బీసీతండా, బావోజీ తండా, రామచంద్రుతండా, రాజమాన్‌సింగ్ తండా, టీక్యతండా, ఖండ్యా తండాగా రిజర్వేషన్లు కేటాయించారు.

అలాగే మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో 192 గ్రామ పంచాయతీల వార్డుల రిజర్వేషన్లు ఎంపీడీవో వేణుమాదవ్, తహసీల్దార్ వీరగంటి మహేందర్, ఆయా పార్టీ నాయకుల సమక్షంలో డ్రాపద్ధతిలో కేటాయించారు. మండ లంలో మొత్తం 26 గ్రామపంచాయతీలుగా ఉండగా మొత్తం 25,409 ఓటర్లు, వారిలో స్త్రీలు 12,898, పురుషులు 12,511 ఓటర్లు ఉన్నారు.

జాతీయ స్విమ్మింగ్ పోటీల్లో ప్రతిభ

ద్వితీయ స్థానాన్నికైవసం చేసుకున్న యువతి



మంగపేట నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో ఈ నెల 21 నుంచి 23 వరకు జరిగిన స్విమ్మింగ్ నేషనల్ చాంపియన్ షిప్‌లో ములుగు జిల్లా మంగపేట మండలంలోని జబ్బోనిగూడెం గ్రామానికి చెందిన జబ్బ భవాని ద్వితీయ స్థానం సాధించి సత్తా చాటింది. గ్రామానికి చెందిన జబ్బ నాగేశ్వరరావు-లక్ష్మి దంపతుల కుమార్తె భవాని 21వ నేషనల్ మాస్టర్స్ చాంపియన్‌షిప్‌లో 25 నుంచి 28 సంవత్సరాల విభాగంలో పాల్గొంది. ఆమె ద్వితీయస్థానం సాధించడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఇద్దరిపై అట్రాసిటీ కేసు

కృష్ణకాలనీ, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): కులం పేరుతో దూషించిన ఇద్దరిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు భూపాలపల్లి సీఐ నరేష్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. భూపాలపల్లి పట్టణ పరిధిలోని ఖాశీంపల్లి నేతకాని కులానికి చెందిన వ్యక్తిని చెప్పుతో దాడి చేసిన ఇదే గ్రామానికి చెందిన వ్యక్తి, అతడి కుమారుడుపై అట్రాసిటీ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. దళితలపై అవమానం దాడి, కులపరమైన వ్యాఖ్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు.

వ్యాయామ ఉపాధ్యాయులను నియమించాలి


మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న పీఆర్టీయూ నాయకులు

వరంగల్ ఎడ్యుకేషన్, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని అన్ని ప్రభు త్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయులను నియమించాలని తెలంగాణ పీఆర్టీయూ అధ్యక్షుడు మన్నె చంద్రయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు ఆదివారం హనుమకొండకు వచ్చిన రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు పున్నం చందర్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రాచర్ల శ్రీనివాస్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు బోడ రాంజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బొగతలో విద్యార్థుల సందడి


బొగత జలపాతం వద్ద విద్యార్థులు

వాజేడు, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): తెలంగాణ నయాగరా బొగత జలపాతం వద్ద ఆదివారం సందడి నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులతో అక్కడి పరిసరాలు కోలాహలంగా మారాయి. వారాంతపు సెలవు కావడంతో భారీ సంఖ్యలో విహార యాత్రకు వచ్చారు. ఆటపాటలతో విద్యార్థులు కేరింతలు కొట్టారు. జలపాతం అందాలను చూస్తూ మురిసిపోయారు.

అటవీ శాఖ నిర్లక్ష్యం!

జలపాతం వద్ద విధులు నిర్వర్తిస్తున్న అటవీ శాఖ సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నట్లు తెలుస్తోంది. జలపాతం ముందు భాగంలో లోతు ఎక్కువగా ఉన్నప్పటికీ విహార యాత్రకు వచ్చిన విద్యార్థులను నీటి లోపలికి అనుమతించడం పట్ల విమర్శలు వస్తున్నాయి. గతంలో ఓ విద్యార్థి నీటి లోతు తక్కువగా ఉన్నప్పటికీ నీటమునిగి మృతి చెందాడు. అయినా జలధారలు ఉన్న ప్రదేశం వద్దకు పంపించడంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. నీటిలోతు తక్కువగా ఉన్నప్పటికీ ప్రమాదాలు జరిగే ఆస్కారం మెండుగా ఉంటుంది. అలాంటి జలపాతం వద్ద సిబ్బంది విధుల్లో ఉన్నప్పటికీ వారిని వారించకపోవడంపై విమర్శలు వస్తున్నాయి.

ఆరోగ్య తెలంగాణే ప్రభుత్వ లక్ష్యం

క్రీడలపై ప్రతి ఒక్కరూ ఆసక్తి పెంచుకోవాలి
యువజన, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి
నగరంలో ఉత్సాహంగా హాఫ్ మారథాన్


కార్యక్రమంలో మాట్లాడుతున్న యువజన క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

హనుమకొండటౌన్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా స్పోర్ట్స్ పాలసీని ప్రభుత్వం తీసుకువచ్చిందని రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమ, యువజన, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఆదివారం హనుమకొండ బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రం వద్ద వరంగల్ ట్రైసిటీ, నాయిని విశాల్ ఫౌండేషన్, క్రెడాయ్ వరంగల్, కియాన్ ఇన్‌ఫ్రా సంయుక్త ఆధ్వర్యంలో హాఫ్ మారథాన్-2025 పోటీలను రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్‌రెడ్డి, కేఆర్ నాగరాజు, మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్, ఎన్పీడీసీఎల్ సీఎం డీ వరుణ్‌రెడ్డిలతో కలిసి మంత్రి పోటీలను ప్రారంభించారు.

ఈసందర్భంగా మంత్రి శ్రీహరి మాట్లాడుతూ.. జిల్లా నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులు రాణించే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం స్పోర్ట్స్ పాలసీని తీసుకువచ్చిందన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండేందుకు క్రీడ ల పట్ల ప్రతి ఒక్కరూ ఆసక్తి పెంచుకుని క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. మారథాన్-2025 పోటీ నిర్వహణతో హనుమకొండ జిల్లాకు దేశవ్యాప్తంగా ఖ్యాతి మరింత వ్యాప్తి చేకూరుతుందన్నారు. 5కే మారథాన్‌ను మంత్రి వాకిటి శ్రీహరి జెండా ఊపి ప్రారంభించగా, పరుగులో మంత్రి, ఎమ్మెల్యేలు, వివి ధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయ డెయిరీ పూర్వవైభవం కోసం రూ.35కోట్ల నిధులు మంజూరుచేసి అభివృద్ధికి కృషి చేస్తానని మంత్రి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మహ్మద్ అజీజ్‌ఖాన్, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, క్రెడాయి ప్రతినిధులు, దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అథ్లెట్లు 5, 10, 21కే రన్ మారథాన్‌లో పాల్గొన్నారు.


మారథాన్‌లో పాల్గొన్న యువతీ, యువకులు

మహిళల అభ్యున్నతే ధ్యేయం

వారి స్వావలంబనే సర్కారు లక్ష్యం
రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు


చీరలు పంపిణీ చేస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

కాటారం, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): మహిళల అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వం ధ్యేయమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మహిళలను అన్నిరంగాల్లో తీర్చిదిద్ది వారి స్వావలంబనకు పాటుపడుతున్నామన్నారు. భూపాలపల్లి జిల్లా కాటారం డివిజన్ కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఇందిరామహిళా శక్తి పథకం కింద ఐదు మండలాల మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఆదివారం ఆయన చీరల పంపిణీ చేశారు. కలెక్టర్ రాహుల్‌శర్మతో కలిసి అందజేశారు. అలాగే ఐదు మండలాల కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు 150 మందికి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహి ళలు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేసి, ఆయా పథకాలను ప్రవేశపెట్టి సమర్థంగా అమలు చేస్తోందన్నారు.

ఆడబిడ్డలకు నాణ్యమైన చీరలను కానుకగా ఇవ్వాలనే సంకల్పంతో ప్రభుత్వం ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. కోటి మందికి చీరలు అందిస్తుందన్నారు. చీరల పంపిణీ పకడ్బందీగా జరగాలని కలెక్టర్‌ను ఆదేశించారు. నాపై నమ్మకం ఉంచి ప్రతి ఎన్నికలోనూ ఆదరిస్తున్నారని, స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ అండదండగా ఉండాలని కోరారు. ఎంతోమంది మూర్ఖులు అవాకులు చెవాకులు మాట్లాడుతున్నారని, రాబోయే మూడేళ్లలో అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తానన్నారు. ప్రభుత్వం 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఉచిత బస్సు సౌకర్యం, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు, సన్నబియ్యం వంటి పథకాలను అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాశ్‌రెడ్డి, సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్, అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, డీఆర్డీవో బాలకృష్ణ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాపు, ఏఎంసీ చైర్‌పర్సన్ పంతకాని తిరుమల సమ్మయ్య, పీఏసీఎస్ చైర్మన్లు ప్రశాంత్, తిరుపతిరెడ్డి, మొండయ్య, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఏపీఎంలు, ఎంఎస్ అధ్యక్షురాలు ఫర్హానాబేగం, సీసీలు, పలువురు స్వశక్తి సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కొండెక్కిన కోడి గుడ్డు

- ఒకటి 8 రూపాయలు
- నెల క్రితం రూ.5.50
- తగ్గిన ఉత్పత్తితో పెరిగిన ధర

కేసముద్రం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : పేద, మధ్య తరగతి వర్గాలకు అందుబాటులో ఉన్న ప్రధాన పౌష్టికాహారమైన కోడిగుడ్డు ధర ఈ చలికాలంలో మండుతోంది. గత నెలలో ఇదే రోజున 30 గుడ్ల కేస్ ధర రూ.165 ఉండగా, తాజాగా రూ.210కి పెరిగింది. వారం, పది రోజులుగా హోల్‌సేల్‌లో కేస్ ధర రూ.180 నుంచి ప్రతిరోజూ రూ.1 నుంచి రూ.2 వరకు పెరుగుతోంది. దీంతో 15 రోజుల క్రితం వరకు రిటైల్‌లో రూ.6లు విక్రయించిన గుడ్డును తాజాగా రూ.8లకు అమ్ముతున్నారు. అధిక ధరతో మధ్యాహ్న భోజనం, ఇతర ప్రభుత్వ హాస్టళ్లలో గుడ్డు వడ్డించడం నిర్వాహకులకు ఆర్థిక భారం పడుతోంది. గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లోని కొన్ని దుకాణాల్లో మాత్రం వినియోగదారులకు రూ.9 చొప్పున అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. సాధారణంగా చలికాలంలో గుడ్లు 20 నుంచి 30 రోజుల వరకు ఎలాంటి ఫ్రీజర్లు అవసరం లేకుండా నిల్వ ఉంటాయి. దీంతో కోడిగుడ్లను ఉత్తరాది రాష్ట్రాలకు ఎగుమతి చేసేందుకు చల్లని వాతావరణం అనుకూలంగా ఉంటుంది.

ఉత్పత్తి తగ్గి.. ధర పెరిగి.. సాధారణంగా ప్రతీ ఏటా కోళ్ల ఫారాల్లో చలి పెరగడంతో గుడ్ల ఉత్పత్తి 60 శాతానికి పడిపోతుంది. దీంతో పాటు గత సీజన్‌లో ఫారాల్లో ఉన్న కోళ్ల బ్యాచ్‌లను చాలామంది నిర్వాహకులు తొలగించడంతో గుడ్ల ఉత్పత్తి గణనీయంగా పడిపోయిందని కేసముద్రంలో ఫారం నిర్వాహకుడు బొబ్బాల యాకూబ్ రెడ్డి తెలిపారు. ఫామ్‌లలో కోళ్లు లేక, ఉన్నచోట చలికారణంగా గుడ్ల ఉత్పత్తి బాగా తగ్గింది. దీంతో సాధారణ డిమాండ్‌కు అనుగుణంగా కోడిగుడ్ల సప్లయ్ లేక ధర అమాంతం పెరుగుతున్నట్లు ఆర్థిక విశ్లేషకులు భావిస్తున్నారు. మరోవైపు రాబోయే డిసెంబర్‌లో క్రిస్మస్, కొత్త సంవత్సర వేడుకల్లో దేశవ్యాప్తంగా లక్షల క్వింటాళ్ల కేకులను తయారు చేస్తారు. ఈ కేకుల తయారీ కోసం కోడిగుడ్లను అధికంగా వినియోగిస్తుంటారు. ఈ క్రమంలో రాబోయే రోజుల్లో మరింత ధర పెరిగే అవకాశం ఉన్నట్లు పలువురు హోల్‌సేల్ విక్రయదారులు తెలిపారు.



మేడారంలో జోరుగా అభివృద్ధి పనులు

తాడ్వాయి, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో అభివృద్ధి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఊరట్టం క్రాస్ స్థూపం నుంచి తాడ్వాయి రోడ్డు మీదుగా ఆర్టీసీ వైజంక్షన్ వరకు, మేడారం, పరిసర గ్రామాల్లో లింక్ రోడ్లు, గ్రామాల్లో అంతర్గత రోడ్ల విస్తరణ పనులు సాగుతున్నాయి. అంతేకాకుండా డ్రెయినేజీ, విద్యుత్ మరమ్మతులు, ప్రధాన కూడళ్ల అభివృద్ధి, దేవస్థానంలో ప్రాకారం, గద్దెల మార్పు, నూతన క్యూలైన్ల ఏర్పాటు, నీడ షెడ్లు వంటి కొన్ని పనులు వేగంగా జరుగుతున్నాయి. రోడ్ల విస్తరణ పనులకు డిసెంబరు 22, దేవస్థానం పనులకు డిసెంబరు 30, మహాజాతరలో భక్తుల సౌకర్యాల పనులు జనవరి 15లోగా పూర్తి కావాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు ఉన్నాయి.



మేడారంలో పనులు చేస్తున్న కూలీలు



జంపన్న వాగులో పనులు చేస్తున్న దృశ్యం

పగిడిద్దరాజు గద్దెను కదిలించిన పూజారులు

మేడారం వనదేవతలు పగిడిద్దరాజు గద్దెను పూజారులు ఆదివారం కదిలించారు. దేవస్థానం మాస్టర్‌ప్లాన్‌లో భాగంగా పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెల స్థల మార్పు, పునర్ ప్రతిష్ఠాపన పనులు చేపట్టాల్సి ఉంది. ఆదివాసీ సంప్రదాయాల ప్రకారం సమ్మక్క- సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజు గద్దెలకు పూజారులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పగిడిద్దరాజు గద్దెను కదిలించారు. ఈ సందర్భంగా పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు మాట్లాడుతూ పునుగొండ్లకు చెందిన పెనుక వంశీయులు ముహూర్తం చేసుకొని పగిడిద్దరాజు గద్దె కదిలింపు కార్యక్రమాన్ని నిర్వహించినట్టు తెలిపారు. పనులు పూర్తయిన వెంటనే గద్దెపై తిరిగి ప్రతిష్ఠిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పూజారులు కాక సారయ్య, కృష్ణయ్య, మునీందర్, అరుణ్, కిరణ్ మహేష్, స్వామి, గోవర్ధన్, బుచ్చిరాములు, రమేష్, జనార్దన్, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

లీగల్ మెట్రాలజీ పరిధిలోకి 18 యంత్రాలు

- వినియోగదారుల రాష్ట్ర అధ్యక్షుడు ఎం. సుదర్శన్
- శివనగర్‌లో శిక్షణ

ఖిలావరంగల్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): వినియోగదారుల రక్షణలో భాగంగా కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ లీగల్ మెట్రాలజీ రూల్స్ 2025 సంవత్సరంలో తమ పరిధిలోకి వచ్చే 18 యంత్రాలను చేర్చిందని వినియోగదారుల రాష్ట్ర అధ్యక్షుడు, దక్షిణాది రాష్ట్రాల సెక్రటరీ జనరల్ మొగిలిచర్ల సుదర్శన్ అన్నారు. ఆదివారం శివనగర్‌లోని సమాఖ్య కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు మురారి కార్తీక్ అధ్యక్షతన తెలంగాణ ఉమ్మడి జిల్లా వినియోగదారుల శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు సంవత్సరాలుగా భారత వినియోగదారుల మంత్రిత్వ శాఖను సీసీసీ దక్షిణాది రాష్ట్రాల కమిటీ కోరిన విధంగా కొన్ని ముఖ్యమైన కొలతల ప్రామాణిక యంత్రాల ధ్రువీకరణ, అమలు అధికారాలను లీగల్ మెట్రాలజీ శాఖ పరిధిలోకి 18 యంత్రాలను చేర్చిందన్నారు. అందులో ముఖ్యంగా వాటర్ మీటర్స్, ఎనర్జీ మీటర్స్, గ్యాస్ మీటర్స్, మాయిశ్చర్ మీటర్స్ డ్రంకెన్‌డ్రైవ్, ఐడెంటిటీకి వాడే బ్రీత్ అనలైజర్స్, వీటి ధ్రువీకరణ, పరిశీలన లీగల్ సెల్ మెట్రాలజీ పరిధిలో ఉంటుందన్నారు. అందులో లీగల్ సెల్ మెట్రాలజీ చట్ట సవరణ త్వరలో చేయబోతుందని తెలిపారు. రహదారి భద్రత చట్టం ప్రకారం రోడ్డు రవాణాశాఖ పరిధిలో అమలవ్వాల్సిన బ్రీత్ ఎనలైజర్ టెస్టు ప్రస్తుతం పోలీసు శాఖ వారు నిర్వహిస్తున్నారన్నారు. అలాగే ఎనర్జీ మీటర్స్ విషయంలో కూడా వినియోగదారుల్లో అనేక అనుమానాలు, వివాదాలు ఉన్న విషయం మనకు తెలిసిందేనన్నారు. కావున రాష్ట్రంలోని జిల్లాల బాధ్యులు తమ జిల్లాల్లో ఈ వివరాలను వివరిస్తూ వినియోగదారులను చైతన్యం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు సీనియర్ న్యాయవాది సీసీఐ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ మురారిశెట్టి యశ్వంత్‌కుమార్, ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు, రాష్ట్ర కార్యదర్శి రావుల రంజిత్‌కుమార్, న్యాయ సలహా సభ్యులు రంగరాజు ఆనందరావు, రాయబారపు భిక్షపతి, బండి అనిల్‌కుమార్ శ్రాణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆశలపై నీళ్లు

(5వ పేజీ తరువాయి)

పోస్టే కావాలని అధిష్ఠానం వద్ద విజ్ఞప్తి చేసింది. అలాగే ప్రస్తుత అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డితో పాటు ఆయన కుమారుడు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి దరఖాస్తు చేసుకున్నారు. అయితే ప్రశాంత్‌రెడ్డికి అధిష్ఠానం హామీ ఇచ్చిందనే ప్రచారం జరిగింది. అయినప్పటికీ అనూహ్యంగా ధన్వంతికి డీసీసీ పగ్గాలు చేజిక్కటం చర్చనీయాంశంగా మారింది.

మహబూబాబాద్ డీసీసీ పీఠం పక్కాగా వెన్నం శ్రీకాంత్‌రెడ్డికే దక్కుతుందనే ప్రచారం జరిగింది. జిల్లా అధ్యక్ష పదవికోసం 46 మంది దరఖాస్తు చేసుకున్నారు. ప్రధానంగా శ్రీకాంత్‌రెడ్డితో పాటు ప్రస్తుత అధ్యక్షుడు భరత్‌చంద్రారెడ్డి, ఘణపురం అంజయ్య, నునావత్ రాధ పేర్లు ప్రముఖంగా వినిపించాయి. అయితే అధిష్ఠానం అందరికీ ఝలక్ ఇస్తూ మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్ సతీమణి, మాజీ మునిసిపల్ చైర్‌పర్సన్ భూక్య ఉమకు ప్రెసిడెంట్ పదవిని అప్పగించారు. దీంతో సీనియర్ నేతలు, ఆశావహుల్లో అసంతృప్తి వ్యక్తం అవుతోంది.

ఉమ్మడి వరంగల్ జిల్లాల్లో మహబూబాబాద్, జనగామ జిల్లాల అధ్యక్ష పదవులు ఎస్టీ మహిళలకే కేటాయించటం చర్చనీయాంశంగా మారింది.

ములుగు పాత కాపుకే.. భూపాలపల్లి పీఠం దుద్దిళ్ల శ్రీధర్‌బాబే డిసైడ్

ప్రస్తుత డీసీసీ అధ్యక్ష పదవులకు ఉమ్మడి జిల్లాల్లో ములుగు మినహా ఎవరికీ కూడా మరోసారి పదవి దక్కలేదు. అయితే ములుగు జిల్లాలో మాత్రం మంత్రి సీతక్క చక్రం తిప్పి తన అనుచరుడికి మూడోసారి డీసీసీ ప్రెసిడెంట్ పదవి దక్కించుకున్నారనే చర్చ జరుగుతోంది. పైడాకుల అశోక్ ఇప్పటికే రెండు సార్లు డీసీసీ ప్రెసిడెంట్‌గా పని చేశారు. పార్టీ నిబంధనల్లో మూడోసారి చాన్స్ లేదని పేర్కొన్నప్పటికీ అనుహ్యంగా పైడాకులకు చాన్స్ రావటం కాంగ్రెస్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. వరంగల్ అధ్యక్ష పదవిని ఎర్రబెల్లి స్వర్ణకు మూడోసారి ఇవ్వకుండా అశోక్‌కు అప్పగించటం వెనుక మంత్రి ఒత్తిడి ఉండొచ్చనే చర్చ ఉంది.

భూపాలపల్లి జిల్లా నుంచి డీసీసీ ప్రెసిడెంట్ పదవి కోసం సుమారు వందమంది వరకు ఆశించారు. అయితే అధిష్ఠానం ఐదేళ్ల సభ్యత్వం, మూడోసారి నోచాన్స్ లాంటి నిబంధనలతో చాలా మంది వెనక్కి తగ్గారు. అయితే ఈ నిబంధనలేవి పార్టీ పాటించలేదని తెలుస్తోంది. భూపాలపల్లి డీసీసీ అధ్యక్ష పదవిని గాజర్ల అశోక్, అప్పం కిషన్, చల్లూరి మధుతో పాటు అనేక మంది కీలక నేతలు ఆశించారు. అనూహ్యంగా భట్టు కర్ణాకర్‌ను వరించింది. 2009 నుంచి కాంగ్రెస్ పార్టీ క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న కర్ణాకర్ వైపు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మొగ్గు చూపారనే చర్చ ఉంది. దీంతో హేమాహేమీలు డీసీసీ పీఠం కోసం పోటీ పడినప్పటికీ ఎమ్మెల్యేను ఒప్పించి, కరుణాకర్‌కే పదవి అప్పగించారనే చర్చ ఉంది. మొత్తానికి కాంగ్రెస్ అధిష్ఠానం ప్రకటించిన డీసీసీ అధ్యక్ష పదవులు కొందరికి సంతోషాన్ని ఇస్తుంటే.. మరికొందరు మాత్రం అంతర్గతంగా అసంతృప్తితో ఉన్నారు.

హిడ్మా ఫ్లెక్సీకి నివాళులర్పించిన వ్యక్తులకు బెయిల్

వేలేరు, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): మావోయిస్టు అగ్రనేత హిడ్మా ఎన్‌కౌంటర్ నేపథ్యంలో ఎన్‌కౌంటర్‌ను నిరసిస్తూ అనేకమంది సోషల్ మీడియాలో పలు రకాల పోస్టులు పెట్టారు. వేలేరు మండలం సోడాషపల్లి గ్రామానికి చెందిన కొయ్యడ సురేష్, మ్యాక బుచ్చయ్య హిడ్మాతో కూడిన ఫ్లెక్సీని ఏర్పాటు చేసి నివాళులర్పించారు. దీనిపై వేలేరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. నిందితులను అరెస్టు చేసి ఆదివారం రిమాండ్‌కు తరలించారు. దీంతో హనుమకొండ నాలుగో అదనపు మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పర్చగా న్యాయవాది వారి తరఫున వాదన వినిపించి నిందితులకు బెయిల్ మంజూరు చేయించారు.

ఆదాయమే తప్ప పట్టింపేది ?

- అమ్మవారి వాహనాలన్నీ ఆలయంలోనే..
- కానరాని పరిసరాల పరిశుభ్రత

వరంగల్ కల్చరల్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): దేశ నలుమూలల నుంచి వచ్చే భక్తులతో నిత్యం రద్దీగా ఉండే వరంగల్‌లోని భద్రకాళి అమ్మవారి దేవాలయం సమస్యలకు నిలయంగా మారింది. రోజు రోజుకు భక్తుల సంఖ్యతో పాటు అమ్మవారి హుండీ ఆదాయం కూడా పెరుగుతోంది. కానీ పెరుగుతున్న భక్తులకు అనుగుణంగా ఆలయ అధికారులు సౌకర్యాలు కల్పించడంలేదు. గతంలో అమ్మవారి ఆలయం పక్కనే ఈవో కార్యాలయం ఉండడంతో పర్యవేక్షణ ఉండేది. ప్రస్తుతం ఆలయానికి ఈవో కార్యాలయానికి మధ్య దూరం పెరగడంతో ఆలయంలో ఏం జరుగుతుందనేది తెలియడంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

భద్రకాళి అమ్మవారికి ఏడాదిలో 4 సార్లు నవరాత్రోత్సవాలు జరుగుతాయి. అందులో ప్రధానమైనవి శాకంబరీ, దసరా శరన్నవరాత్రోత్సవాలు. ఈ ఉత్సవాల్లో అమ్మవారి ఉత్సవమూర్తిని ఉదయం, సాయంత్రం ఆ రోజు అలంకరణ ఏ వాహన సేవ నిర్వహించాలో ఆ సేవలను నిర్వహిస్తారు. ఈ సేవలకు నిర్వహించే వాహనాలు ఉత్సవాల అనంతరం ఆలయంలో ఇష్టారీతిగా పక్కకు పెడుతున్నారు. రోజు రోజుకు పెరుగుతున్న భక్తుల రద్దీ దృష్ట్యా అమ్మవారి స్నపన మండపంలో ఉత్సవమూర్తికి పూజలు, ప్రముఖులు వస్తే ఆశీర్వచనం ఉంటుంది. ఆ ప్రాంతంతో పాటు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం వెనుకాల ఆంజనేయస్వామి ఆలయం పక్కకు, శివాలయం పక్కకు వాహనాలను పెట్టారు. దీంతో స్థలాప్రభావంతో భక్తులకు ఇబ్బందిగా మారింది. వాహనాలు తుప్పు పట్టే అవకాశం ఉందని ఉత్సవాల్లో వినియోగించే వాహనాలను అధికారులు వేరో చోటికి తరలించాలని భక్తులు కోరుతున్నారు.



ఆలయంలోనే ఉన్న అమ్మవారి వాహనాలు

అమ్మవారి చీరల కౌంటర్ ఏర్పాటు చేయాలి

అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు అమ్మవారికి చీరల వస్త్ర సమర్పణ జరుగడం ఆ వస్త్రాలను వెంటనే చీరల కౌంటర్‌కు తరలించడం జరుగుతుంది. భక్తితో అమ్మవారికి చీరలను కట్టించాలని ఎంతో భక్తితో తెచ్చే భక్తులు ఆ వస్త్రాలను అర్చకులకు ఇవ్వగా అర్చకులు అమ్మవారి ఆలయం బయటనే టేబుల్ పై ఉత్సవమూర్తి వద్ద పెట్టడం, అర్చకుల వెనుక స్వీపర్లు వెంటనే ఆ చీరలను చీరల కాంట్రాక్టర్ వద్దకు తీసుకెళ్లడం జరుగుతోంది. ఈ సన్నివేశాలను చూసిన భక్తులు నొచ్చుకున్న సంఘటనలు అనేకం ఉన్నాయి. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఆలయ ప్రాంగణంలో ఈ చీరల కౌంటర్ ఇబ్బందికరంగా మారింది. ఓ పక్క అమ్మవారి వాహనాలు మరో పక్క చీరల కౌంటర్లు వలన హోమం నిర్వహించలేకపోతున్నారు. అమ్మవారి దర్శనం అనంతరం భక్తులు కూర్చోవడానికి స్థలం లేక ఇబ్బందులు పడుతున్నారు.

పడకేసిన పారిశుధ్యం

అమ్మవారి దేవాలయంలో ఎక్కడ చూసిన చెత్తనే కనిపించడం ఆలయ ప్రాంగణంలో, గర్భాలయంలో చీపుర్లు పట్టుకొని తిరగడం, దర్శనానికి వచ్చే భక్తులకు చీపుర్లు తాకడం వంటి సంఘటనలు జరుగుతున్నాయని భక్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఆలయ అధికారులు స్పందించి భక్తులకు సరిపడా సౌకర్యాలు కల్పించాలని, ఆలయంలో పరిశుభ్రత దృష్టి సారించాలని భక్తులు కోరుతున్నారు. అదే విధంగా వాహనాల కోసం షెడ్ నిర్మాణం, చీరలకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.



గుడిలోనే ఏర్పాటు చేసిన చీరల కౌంటర్

ఏ పూలు తేవాలి నీ పూజకు..

సిద్ధేశ్వరాలయ అర్చకుడి పూలంగి సేవ

హనుమకొండ కల్చరల్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): ఆయన ఎలాంటి ఆడంబరం లేకుండా గత ఆరు సంవత్సరాలుగా నిర్విరామంగా పూలంగి (పూల) సేవ చేస్తున్నారు. హనుమకొండ బ్రాహ్మణవాడలోని అన్ని ఆలయాల్లో నిత్యం జరిగే పూజా కార్యక్రమాల్లో ఆయన అందించే పువ్వులతో మూలవిరాట్‌లకు అలంకరిస్తున్నారు. అంతేగాక ఉత్సవ సమయాల్లోనూ ఈయన వరంగల్, హైదరాబాద్, విజయవాడ తదితర ప్రాంతాల నుంచి తెప్పించిన పూలనే వినియోగించడం విశేషం.

హనుమకొండ బ్రాహ్మణవాడలోని స్వయంభువు సిద్ధేశ్వరాలయంలో అర్చకుడిగా పనిచేస్తున్న సిద్ధేశుని రవికుమార్ ఆరేళ్లుగా పూలతో దైవ సేవ చేస్తున్నారు. మొదటగా తన నివాసానికి సమీపంలో ఉన్న దొప్ప లక్ష్మీనర్సింహస్వామి వారు ఆరేళ్ల క్రితం కలలోకి వచ్చి ఆయనకు పూల సేవ చేయాలని కోరారని, అప్పటి నుంచి తన సేవ మొదలైందని చెప్పారు. అలా మొదలైన సేవ క్రమేపీ కొద్ది నెలల్లోనే ఇదే ప్రాంతంలోని హనుమద్గిరి రంగనాథస్వామి ఆలయం, పెద్ద కోవెల, దత్తాత్రేయ స్వామి ఆలయానికి ఇక్కడే ఉన్న పంచరామ ఆలయంతో పాటు తాను పనిచేస్తున్న సిద్ధేశ్వరాలయాలకు విస్తరించింది. ఎంత లేదన్నా నెలకు రూ. 50 వేల నుంచి రూ. 60 వేలు, వీటితో పాటు ఉత్సవ సమయాల్లో ఇంకా ఎక్కువ డబ్బులు వెచ్చించి ఆయన పలు రకాల పువ్వులను తెప్పించి ఆలయాలకు అందజేసి సంతృప్తి చెందుతున్నారు. ఎప్పుడు చూసినా రెండు చేతుల్లో సంచుల్లో పూలతో ఆలయాల వైపు నడుచుకుంటూ వెళ్లే రవికుమార్ తన జీవితకాలం ఈ పూలంగి సేవ చేస్తానని తెలిపారు. కార్తీకమాసం లో ప్రతీ సోమవారం సిద్ధేశ్వరాలయంలో, హనుమకొండ విక్కీ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన గజాణన మండలి వేడుకలప్పుడు రెండుసార్లు అన్నదానాలు చేపడుతున్నట్లు చెప్పారు.



పూలతో ఆలయానికి వస్తున్న పూజారి రవికుమార్



రవి కుమార్ తెచ్చిన పూల అలంకరణలో పెద్ద కోవెలలోని స్వామివారు

దివ్యాంగులకూ స్వయం సహాయక సంఘాలు

- ఈ సంఘాల్లో స్త్రీలతో పాటు పురుషులూ సభ్యులు
- ఉమ్మడి జిల్లాలో 556 దివ్యాంగ సంఘాల ఏర్పాటు
- వృద్ధులు, కిశోర బాలికలకు ఎస్‌హెచ్‌జీలు
- డీఆర్‌డీవో, మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు

హనుమకొండ, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): స్వయం సహాయక సంఘాలు (ఎస్‌హెచ్‌జీ) అంటే మహిళలకే అనుకుంటాం కదా..! ఆ భావన మారింది. ఇప్పటి వరకు మహిళల భాగస్వామ్యంతో ఏర్పాటైన సంఘాలకే బ్యాంకు లికేజీ, స్త్రీ నిధి రుణాలు ఇస్తూ వచ్చారు. ఆ పరిస్థితి మారింది. మహిళలకు మాత్రమే కాదు.. ఎస్‌హెచ్‌జీలను దివ్యాంగులకు, వృద్ధులకు, కిశోర బాలికలకూ అందుబాటులోకి ప్రభుత్వం తీసుకువచ్చింది. వీరు కూడా ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి, స్వావలంబన సాధించడానికి, మహిళా సంఘాలను స్ఫూర్తిగా తీసుకోవాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. దివ్యాంగ స్వయం సహాయక సంఘాలు (పీడబ్ల్యుడీఎస్)ల్లో మహిళలతో పాటు పురుషులు కూడా సభ్యులుగా ఉంటారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ద్వారా గ్రామీణాభివృద్ధి సంస్థ పీడీ, పురపాలక సంఘాల్లో మెప్మా పీడీలకు దివ్యాంగులతో యుద్ధ ప్రాతిపదికన స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని డీఆర్‌డీవో, పురపాలక సంఘాలు ఇప్పటికే చాలా వరకు ఏర్పాటు చేశాయి. వీటన్నిటినీ ఆన్‌లైన్‌లో సైతం నమోదు చేశాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా దివ్యాంగ ఎస్‌హెచ్‌జీలతోపాటు వృద్ధులు, కిశోర బాలికల స్వయం సహాయక సంఘాలను కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఇవి కూడా మహిళా ఎస్‌హెచ్‌జీల మాదిరిగానే పని చేస్తాయి. వీటికి కూడా ఈ సంఘాల మాదిరిగానే బ్యాంకులు రుణాలను అందజేస్తాయి. ప్రభుత్వ ప్రోత్సాహకాలు అందుతాయి. ఇతరత్రా ప్రయోజనాలు వర్తిస్తాయి.



స్వయం సహాయక సంఘాల్లో సభ్యులైన వృద్ధులు

556 దివ్యాంగ సంఘాలు

ఉమ్మడి వరంగల్ జిల్లాలో 1,442 దివ్యాంగ ఎస్‌హెచ్‌జీలు ఏర్పాటు చేయాలన్నది లక్ష్యం కాగా, ఇప్పటివరకు 556 దివ్యాంగుల ఎస్‌హెచ్‌జీలు ఏర్పాటు చేశారు. హనుమకొండ జిల్లాలో 345 సంఘాలే ఏర్పాటు చేయాల్సి ఉండగా, 210 వరకు ఏర్పాటు చేశారు. వరంగల్ జిల్లాలో 272 ఏర్పాటు చేయాలన్నది లక్ష్యం కాగా, 56 ఏర్పాటయ్యాయి. జనగామ జిల్లాలో 283కు గాను 68, మహబూబాబాద్ జిల్లాలో 332కు గాను 145, ములుగు జిల్లాలో 112కు గాను 52, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 98కిగాను 25 సంఘాలు ఏర్పాటయ్యాయి. త్వరలో మరిన్ని సంఘాలను ఏర్పాటు చేసే దిశగా కసరత్తు జరుగుతోంది. క్షేత్రస్థాయి సిబ్బంది దివ్యాంగుల వద్దకు వెళ్లి వారికి స్వయం సహాయక సంఘాల ఏర్పాటు ఆవశ్యకత, వాటి వల్ల ఒకగూరే ప్రయోజనాలను వివరించడం ద్వారా సంఘాలుగా ఏర్పాటు అయ్యేట్లు ప్రోత్సహిస్తున్నారు. దివ్యాంగులు ఇప్పుడిప్పుడే ముందుకు వస్తున్నారు.

హనుమకొండ టాప్

దివ్యాంగ స్వయం సహాయ సంఘాల ఏర్పాటులో హనుమకొండ జిల్లా రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచింది. రెండోస్థానంలో కరీంనగర్ జిల్లా ఉంది. జిల్లాలో సదరమ్ శిబిరాల ద్వారా దివ్యాంగులుగా ధృవీకరణ పొందిన వారు 27,290 మంది ఉన్నారు. వీరిలో 13,540 మంది పింఛన్ తీసుకుంటున్నారు. హనుమకొండ జిల్లాలోనే దివ్యాంగులు అధిక సంఖ్యలో ఉన్నారు. వీరి సంఖ్యను బట్టి సుమారు వెయ్యి సంఘాల వరకు ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉంది. దీనితో ఈ జిల్లాలో వీరితో వీలైనన్ని ఎక్కువ ఎస్‌హెచ్‌జీలను ఏర్పాటు చేసేందుకు డీఆర్‌డీఏ క్షేత్రస్థాయి సిబ్బంది జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అర్హులైన దివ్యాంగులను గుర్తించి వారు ఎస్‌హెచ్‌జీలో సభ్యులుగా చేరేట్టు చర్యలు తీసుకుంటున్నారు. దివ్యాంగులతోపాటు జిల్లాలో 189 వృద్ధుల స్వయం సహాయక సంఘాలను, 192 కిశోర బాలిక స్వయం సహాయక సంఘాలను ఇప్పటి వరకు ఏర్పాటు చేశారు.

వెయ్యి సంఘాల ఏర్పాటు లక్ష్యం

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా డీఆర్‌డీవో, మెప్మా క్షేత్రస్థాయి అధికారులు దివ్యాంగ స్వయం సహాయక సంఘాల ఏర్పాటును వేగవంతం చేశారు. పది నుంచి పదిహేను మందితో గ్రూప్ ఏర్పాటు చేసి దివ్యాంగ మహిళను అధ్యక్షురాలిగా చేసి బ్యాంకు ఖాతాలు తెరిపిస్తున్నారు. ఈ సంఘాలకు రుణం ఇవ్వడంతో పాటు సభ్యులకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇస్తారు. శిక్షణలో ప్రతిభ చూపేవారికి ఉద్యోగావకాశాలు కల్పిస్తారు. ఒక్కో జిల్లాలో డీఆర్‌డీవో పరిధిలో వెయ్యి సంఘాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్దేశించింది.

ప్రయోజనాలు

దివ్యాంగుల స్వయం సహాయక సంఘాలలో చేరిన వారికి దివ్యాంగు చట్టంపై అవగాహన, వారి భద్రత, హక్కులు, సమకూర్చబడే సదుపాయాలు, సభ్యులకు మానసిక స్థైర్యం, ఆత్మవిశ్వాసం పెంపొందేందుకు నిపుణులతో కౌన్సెలింగ్, అసెస్‌మెంట్, ట్రీట్‌మెంట్, పునరావాసం సేవలు అందిస్తారు. నైబర్‌హుడ్ సెంటర్లు ఏర్పాటు చేస్తారు. జీవనోపాదుల శిక్షణ ఇస్తారు. ఆదాయాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు రుణసదుపాయం అందజేస్తారు. ప్రభుత్వం ద్వారా ఒక్కో సంఘానికి రూ.15వేలు రివాల్వింగ్ ఫండ్ అందజేస్తారు. వీఆర్ఎఫ్, సీఐఎఫ్, లోన్‌బీమా, ప్రమాదబీమా పెన్షన్ మంజూరు వంటి సదుపాయాలు కల్పిస్తారు. వృద్ధ మహిళా సంఘాల్లో సభ్యులైన వారికి సామాజిక భద్రత, వారి హక్కుల రక్షణ, వృద్ధాప్యంలో వచ్చే ఆరోగ్య సమస్యలకు చికిత్స, మానసిక సమస్యలపై అవగాహన కల్పిస్తారు. వారిలో మానసిక స్థైర్యాన్ని నింపుతారు. ప్రభుత్వం ద్వారా ఒక్కో సంఘానికి రూ.15వేల రివాల్వింగ్ ఫండ్ అందజేస్తారు. కిశోర బాలికల స్వయం సహాయక సంఘాల విషయంలో ప్రత్యేక మార్గదర్శకాలు త్వరలో జారీ అవుతాయి.

రిజర్వేషన్లు ఖరారు



ములుగు జిల్లాలో 146 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు

ములుగు, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): సర్పంచ్ ఎన్నికలకు రిజర్వేషన్లు ఖరారయ్యాయి. జిల్లా వ్యాప్తంగా 171 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వీటిలో 146 గ్రామ పంచాయతీలకు సర్పంచ్ ఎన్నికలను నిర్వహించేందుకు అధికారులు ప్రణాళికలు రూపొందించారు. మంగపేట మండలంలో గిరిజన, గిరిజనేతర వివాదం ఉండటంతో అక్కడ ఎన్నికలు నిలిపివేశారు. జిల్లా వ్యాప్తంగా 66 ఎస్టీ జనరల్, 34 ఎస్టీ మహిళ, 6 ఎస్సీ జనరల్, 4 ఎస్సీ మహిళ, 4 బీసీ జనరల్, 1 బీసీ హహిళ, 21 జనరల్, 10 జనరల్ మహిళలకు రిజర్వేషన్లు కేటాయించారు.

ఏటూరునాగారం మండలంలో 12 గ్రామ పంచాయతీలు

అల్లంవారిఘనపూర్ (ఎస్టీ మహిళ), చల్పాక (ఎస్టీ జనరల్), చిన్నబోయినపల్లి (ఎస్టీ జనరల్), ఏటూరునాగారం (జనరల్ మహిళ), కోయగూడ (ఎస్టీ మహిళ), ముళ్లకట్ట (ఎస్టీ జనరల్), రామన్నగూడెం (జనరల్), శంకరాజుపల్లి (జనరల్), రొయ్యూరు (ఎస్టీ జనరల్), షాపల్లి (ఎస్టీ జనరల్), శివాపూర్ (ఎస్టీ మహిళ), కొండాయి (ఎస్టీ మహిళ)కు కేటాయించారు.

గోవిందరావుపేట మండలంలో 18

బాలాజినగర్ (ఎస్టీ జనరల్) బుస్సాపూర్ (ఎస్టీ జనరల్), చల్వాయి, (ఎస్టీ మహిళ), గాంధీనగర్ (ఎస్టీ మహిళ, గోవిందరావుపేట (ఎస్టీ (జనరల్,) కర్లపల్లి (ఎస్టీ మహిళ), కోటగడ్డ (ఎస్టీ జనరల్), లక్నవరం (ఎస్టీ జనరల్), లక్ష్మీపూర్ (ఎస్టీ జనరల్), మచ్చాపూర్ (జనరల్), మొట్లగూడెం (ఎస్టీ మహిళ), ముత్తాపూర్ (ఎస్టీ జనరల్), పాపయ్యపల్లి (ఎస్టీ మహిళ), పస్రా (ఎస్టీ మహిళ , రాఘవపట్నం (ఎస్టీ జనరల్) రామ్‌నగర్ (ఎస్టీ మహిళ), రంగాపూర్ (ఎస్టీ జనరల్), సోమల గడ్డ (ఎస్టీ మహిళ)కు కేటాయించారు.

జేడీ మల్లంపల్లిలో 10

ఎండీగౌస్‌పల్లి (ఎస్సీ జనరల్), మల్లంపల్లి (జనరల్), భూపాలనగర్ (జనరల్), రామజందాపురం (జనరల్ మహిళ), శివాతండా (ఎస్టీ జనరల్), దేవనగర్ (బీసీ జనరల్), కొడిషాలకుంట (జనరల్ మహిళ), శ్రీనగర్ (జనరల్), గుర్తూరుతండా (ఎస్టీ జనరల్), ముద్దునూరుతండా (ఎస్టీ మహిళ)కు కేటాయించారు.

వెంకటాపూర్ మండలంలో 23

అడవిరంగాపూర్ (బీసీ మహిళ), బూర్గుపేట (ఎస్టీ మహిళ), చక్రవర్తిపల్లి (ఎస్టీ జనరల్), ఇంచంచెరువుపల్లి (ఎస్టీ జనరల్), జవహర్‌నగర్ (ఎస్టీ జనరల్), కేశవపూర్ (బీసీ జనరల్), లక్ష్మీదేవపేట (ఎస్టీ మహిళ), లక్ష్మీపురం (జనరల్ మహిళ , లింగాపూర్ (జనరల్ మహిళ), మల్లపల్లి (జనరల్), నల్లగుంట (ఎస్టీ మహిళ) , నారాయణగిరిపల్లి (జనరల్), నర్సాపూర్ (బీసీ జనరల్), నర్సింగాపూర్ (ఎస్సీ మహిళ), పాలంపేట (జనరల్), పాపయ్యపల్లి (జనరల్), రాజేశ్వర్‌రావుపల్లి (జనరల్), రామంజపూర్ (ఎస్టీ జనరల్), సింగరగుంటపల్లి (జనరల్ మహిళ), తిమ్మాపూర్ (ఎస్సీ జనరల్), వెల్తుర్లపల్లి (జనరల్ మహిళ), వెంకటాపూర్ (జనరల్ మహిళ) , ఎల్లారెడ్డిపల్లి (జనరల్)కు కేటాయించారు.

ములుగు మండలంలో 19

అబ్బాపూర్ (ఎస్సీ జనరల్), అంకన్నగూడెం (ఎస్టీ జనరల్), బంజరుపల్లి (జనరల్), బరిగలోనిపల్లి (జనరల్), దేవగిరిపట్నం (ఎస్టీ మహిళ) ఇంచర్ల (బీసీ మహిళ) , జగ్గన్నపేట (ఎస్టీ జనరల్), జాకారం (జనరల్ మహిళ), జంగాలపల్లి (జనరల్), కన్నాయిగూడెం (కోయ మహిళ), కాసీందేవ్‌పేట (జనరల్ మహిళ) , కొత్తూరు (ఎస్టీ జనరల్), మదనపల్లి (ఎస్సీ మహిళ), పంచొత్కులపల్లి (ఎస్టీ మహిళ), పత్తిపల్లి (ఎస్టీ మహిళ), పెగడపల్లి (ఎస్టీ జనరల్), పొట్లాపూర్ (జనరల్ మహిళ), రాయినిగూడెం (బీసీ మహిళ), సర్వాపూర్ (ఎస్టీ జనరల్)కు కేటాయించారు.

తాడ్వాయి మండలంలో 18

అంకంపల్లి (ఎస్టీ జనరల్), బందాల (ఎస్టీ మహిళ), బయ్యక్కపేట (ఎస్టీ జనరల్), బీరెల్లి (జనరల్ మహిళ), దామెరవాయి (ఎస్టీ జనరల్), గంగారం (ఎస్టీ మహిళ), కాల్వపల్లి (ఎస్టీ మహిళ), కామారం పీటీ (ఎస్టీ జనరల్), కాటాపూర్ (జనరల్), లింగాల (ఎస్టీ జనరల్)), మేడారం (ఎస్టీ మహిళ), నార్లాపూర్ (ఎస్టీ జనరల్) , నర్సాపూర్ పీఏ (ఎస్టీ మహిళ), ఊరట్టం (ఎస్టీ మహిళ) , పంబాపూర్ (ఎస్టీ జనరల్), రంగాపూర్ (జనరల్), తాడ్వాయి (ఎస్టీ మహిళ), వెంగళాపూర్ (ఎస్టీ జనరల్)కు కేటాయించారు.

కన్నాయిగూడెం మండలంలో 11

అల్లాపూర్ (ఎస్టీ జనరల్), ఏటూరు (జనరల్), కంతనపల్లి (ఎస్టీ మహిళ), రాజన్నపేట (ఎస్టీ మహిళ), సర్వాయి (ఎస్సీ మహిళ), తుపాకులగూడెం (ఎస్టీ జనరల్), బుట్టాయిగూడెం (జనరల్ మహిళ), చింతగూడెం (ఎస్సీ జనరల్), గూరేవుల (ఎస్టీ జనరల్), లక్ష్మీపురం (ఎస్టీ జనరల్), ముప్పనపల్లి (ఎస్టీ మహిళ)కు కేటాయించారు.

వెంకటాపురం మండలంలో 18

అలుబాక (ఎస్టీ జనరల్), బర్లగూడెం (ఎస్టీ మహిళ), మర్రిగూడెం (ఎస్టీ జనరల్), బెస్తగూడెం (ఎస్టీ మహిళ), బోదపురం (ఎస్టీ జనరల్), ఎదిర (ఎస్టీ మహిళ), మరికాల (ఎస్టీ జనరల్), మొర్రవానిగూడెం (ఎస్టీ మహిళ), నూగూరు (ఎస్టీ జనరల్), పాత్రాపురం (ఎస్టీ మహిళ), రాచపల్లి (ఎస్టీ మహిళ), రాంచంద్రాపురం (ఎస్టీ మహిళ), సురవీడు (ఎస్టీ జనరల్), తిప్పాపురం (ఎస్టీ మహిళ), ఉప్పేడు వీరాపురం (ఎస్టీ మహిళ), వీరభద్రాపురం (ఎస్టీ జనరల్), వెంకటాపురం (ఎస్టీ జనరల్), వీఆర్‌కేపురం (ఎస్టీ జనరల్)కు కేటాయించారు.

వాజేడు మండలంలో 17

అయ్యవారిపేట (ఎస్టీ మహిళ), చంద్రుపట్ల (ఎస్టీ జనరల్), పింకుపల్లి (ఎస్టీ జనరల్), చెరుకూరు (ఎస్టీ జనరల్), చింతూరు (ఎస్టీ మహిళ), ధర్మవరం (ఎస్టీ మహిళ), దూలాపురం (ఎస్టీ మహిళ), ఎడ్జర్లపల్లి (ఎస్టీ జనరల్), గుమ్మడిదొడ్డి (ఎస్టీ జనరల్), కొంగాల (ఎస్టీ మహిళ), క్రిష్టాపురం (ఎస్టీ జనరల్), మురుమూరు (ఎస్టీ మహిళ), నాగారం (ఎస్టీ మహిళ), పెదగొల్లగూడెం (ఎస్టీ జనరల్), పేరూరు (ఎస్టీ హహిళ), పూసూరు (ఎస్టీ జనరల్), టేకులగూడెం (ఎస్టీ జనరల్)కు కేటాయించారు.

మహిళా సంక్షేమానికి పెద్దపీట

(5వ పేజీ తరువాయి)

మాదిరిగానే వచ్చే స్థానిక సంస్థల ఎన్నిక ల్లో కూడా కాంగ్రెస్‌ను ఆశీర్వదించాలని మంత్రి కోరారు.

బీఆర్‌ఎస్ హయాంలో నాసిరకం చీరలు

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం హయాంలో మహిళలకు నాసిరకం చీరలు పంపిణీ చేశారని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ విమర్శించారు. వరి నారు చుట్టూ చుట్టడానికి మాత్రమే అవి ఉపయోగపడ్డాయన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అత్యంత నాణ్యమైన చీరలను ఆడపడుచులకు అందిస్తున్నామని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళల సంక్షే మానికి ప్రభుత్వం విశేష కృషి చేస్తోందన్నారు. మహిళలకు క్యాంటీన్లు, రుణాలు, ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ పంపులు, ఇందిరమ్మ ఇళ్లు, ఉచితంగా బస్సు ప్రయాణం కల్పిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాశ్‌రెడ్డి, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, డీఆర్‌డీవో పీడీ బాలకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్లు గుమ్మడి శ్రీదేవి, మొండయ్య, కాంగ్రెస్ నాయకులు దండు రమేష్, సుంకరి రాంచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

మేడారంలో ముందస్తు మొక్కులు

(5వ పేజీ తరువాయి)



వనదేవతల గద్దెల ప్రాంగణంలో భక్తులు

గద్దెలకు భక్తులు వెల్లడానికి ఒకే దారిని అధికారులు ఏర్పాటు చేశారు. ఆదివారం వారాంతపు సెలవు కావడంతో వేల సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. ఈ క్రమంలో భక్తులు గద్దెకు వెళ్లి వచ్చే సమయంలో ఎదురెదురుగా రావాల్సి వచ్చింది. దీంతో గద్దె వద్ద భక్తుల రద్దీ అధికమైంది.

వేచి ఉండి.. తల్లులను దర్శించుకొని..

మేడారం తరలివచ్చిన భక్తులు జరుగుతున్న అభివృద్ధి పనులతో కలిగిన ఇబ్బందులను పట్టించుకోకుండా వేచి ఉండి సమ్మక్క సారలమ్మలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అయితే దేవస్థా నంలో గద్దెల పనులు త్వరగతిన పూర్తి చేయాలని కోరుతున్నారు. జాతర సమయం దగ్గర పడుతున్న కొద్దీ భక్తుల సంఖ్య పెరుగుతోందని అన్నారు. అభివృద్ధి పనులతో రహదారులు, దేవస్థానం భక్తులకు అసౌక ర్యంగా మారాయి. అయితే ముందస్తు మొక్కులు చెల్లించుకోవడానికి వస్తున్న వేలాది మంది భక్తులకు ఇబ్బందులు కుగకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. గద్దెల వద్ద, భక్తులు వచ్చే దారిలో ఉంటూ సలహాలు, సూచనలు చేశారు. రహదారుల వెంబండి పెట్రోలింగ్ చేసూ రోడ్లపై వాహనాలు నిలుపకుండా ట్రాఫిక్‌ను నియంత్రించారు.

ఇంకా వీడని నిర్లక్ష్యం

మేడారం పనుల నేపథ్యంలో భక్తులు వచ్చే దారిలో ఎక్కడా తాగునీరు సౌకర్యాన్ని కల్పించలేదు. దీంతో వృద్ధులు, పిల్లలు, మహిళలకు, వికలాంగులు ఇబ్బంది పడ్డారు. అంతేకాకుండా దేవస్థానం పరిసరాల్లో అధికారుల జాడ కనిపించడం లేదని భక్తులు అంటున్నారు. వందల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరుగుతున్న క్రమంలో స్థానికంగా ఉండకపోవడాన్ని తప్పుపడుతున్నారు.


పుణ్యస్నానాలు ఆచరిస్తున్న భక్తులు

పల్లెల్లో సందడి

(5వ పేజీ తరువాయి)

అడ్వాలపల్లి (జనరల్ మహిళ), కొండంపేట (జనరల్ మహిళ)కు కేటాయించారు.

మహాముత్తారం : మండలంలో 24 గ్రామపంచాతీలు ఉండగా వాటిలో 12 జనరల్, 8 ఎస్టీ, ఎస్సీలకు 4 స్థానాలు కేటాయించారు. బీసీలకు స్థానాలు కేటాయించలేదు. జనరల్ 6 స్థానాలలో కనుకునూర్, నల్లకుంట మీనాజీపేట, నర్సింగాపూర్, పెగడపల్లి, రెడ్డిపల్లి, స్తంభంపల్లి(పీపీ) మహిళలకు కేటాయించారు. మరో 6 స్థానాలలో గండికామారం, పోలారం, ప్రేమ్‌నగర్, సింగంపల్లి, వజినేపల్లి, యామన్‌పల్లి స్థానాలను జనరల్‌కు కేటాయించారు. ఎస్టీలకు కేటాయించిన 8 స్థానాల్లో కొర్లకుంట, మాదారం సింగారం, యత్నారం గ్రామపంచాతీలను మహిళలకు కేటాయించారు. బోర్లగూడెం, జీలపల్లి, రేగులగూడెం, స్తంభంపల్లి(వీకే) స్థానాలను జనరల్‌కు కేటాయించారు. ఎస్సీల 4 స్థానాలలో మహబూబ్‌పల్లి, నిమ్మగూడెం గ్రామపంచాయతీలనుమహిళలకు కేటాయించి, మహాముత్తారం, ములుగుపల్లి స్థానాలను జనరల్‌కు కేటాయించారు.

- మహదేవపూర్ రూరల్ : పలిమెల మండలంలో మొత్తం 8 గ్రామపంచాయతీలు ఉండగా వాటిల్లో 3ఎస్టీ, 1ఎస్సీ, 4జనరల్ స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు చేశారు. దమ్మూర్ (జనరల్), లెంకలగడ్డ (జనరల్ మహిళ), మోదేడు (ఎస్టీ మహిళ), ముకునూర్ (ఎస్టీ జనరల్), నీలంపల్లి (జనరల్ మహిళ), పలిమెల (ఎస్టీ జనరల్), పంకెన (ఎస్సీ జనరల్), సర్వాయిపేట (జనరల్)ను కేటాయించారు.
- మొగుళ్లపల్లి, (ఆంధ్రజ్యోతి): మండలంలో 26 గ్రామపంచాయతీలకు సర్పంచ్ రిజర్వేషన్లను అధికారులు ఖరారు చేశారు. మండలంలో 26 గ్రామపంచాయతీలు ఉండగా వాటిలో ఎస్సీ - 6, బీసీ-7, జనరల్ -13 స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. పిడిసిల్ల, ఆకినపల్లి, ఎల్లారెడ్డిపల్లి, అంకుషాపూర్, గణేష్‌పల్లి, బద్దంపల్లి, మొట్లపల్లి, ఇప్పలపల్లి, ఇస్సిపేట, కాసులపాడు, బంగ్లపల్లి, పాత ఇస్సిపేట, మేదరమెట్ల (జనరల్), చింతలపల్లి, మెట్‌పల్లి, గుడిపాడు, పెద్దకోమటిపల్లి, రంగాపూర్, ములుకలపల్లి (ఎస్సీ మహిళ), గుండ్లకర్తి, పర్లపల్లి, పోతుగల్లు, వేములపల్లి (బీసీ జనరల్), కొర్కిశాల, మొగుళ్లపల్లి, నర్సింగాపూర్ (బీసీ మహిళ), చింతలపల్లి, మెట్టుపల్లి, గుడిపాడు (ఎస్సీ జనరల్), పెద్దకోమటిపల్లి, రంగాపురం, ములుకలపల్లి (ఎస్సీ మహిళ)గా రిజర్వేషన్లు ఖరారయ్యాయి.
- చిట్యాల (ఆంధ్రజ్యోతి): మండలంలో 26 గ్రామం పంచాయతీలు ఉన్నాయి. అందుకుతండా (బీసీ మహిళ), బావుసింగ్‌పల్లి (జనరల్), చైన్‌పాక (ఎస్టీ జనరల్), చల్లగరిగ (ఎస్సీ జనరల్), చింతకుంట రామయ్యపల్లి (బీసీ మహిళ), చిట్యాల (బీసీ మహిళ), దూత్‌పల్లి (ఎస్సీ మహిళ), గిద్దెముత్తారం (జనరల్ మహిళ), గోపాల పురం (బీసీ జనరల్), గుంటూరుపల్లి (జనరల్ మహిళ), గోపాలపురం (బీసీ జనరల్), జడల్‌పేట (జనరల్ మహిళ), జూకల్లు (ఎస్సీ మహిళ), కైలాపూర్,(జనరల్), కాల్వపల్లి(జనరల్), కొత్తపేట (జనరల్), లక్ష్మీపూర్ తండా (ఎస్టీ మహిళ), ముచినిపర్తి (బీసీ జనరల్), నవాబుపేట(ఎస్సీ మహిళ), నైన్‌పాక(జనరల్), పాశిగడ్డతండా (ఎస్టీ జనరల్), రామచంద్రపురం(బీసీ మహిళ), తిరుమలపురం (ఎస్సీ జనరల్). , వరికోల్‌పల్లి (జనరల్ మహిళ), వెంచరామి,(జనరల్ మహిళ), వొడితల(జనరల్), ఎలేటిరామయ్యపల్లి (బీసీ జనరల్).
- కాటారం : మండలంలో 24 గ్రామపంచాయతీలు, 210 వార్డులు ఉన్నాయి. కాటారం, గుమ్మళ్లపల్లి, విలాసాగర్, బయ్యారం జీపీలు(ఎస్సీ జనరల్), దామెరకుంట, రేగులగూడెం, అంకుసాపూర్, చింతకాని జీపీలు (ఎస్సీ మహిళ), ధన్వాడ, ఆదివారంపేట, ప్రతాపగిరి, ధర్మసాగర్, చిద్నెపల్లి, శంకరంపల్లి జీపీలు(జనరల్), గంగారం, నస్తూరుపల్లి, మేడిపల్లి, జాదరావుపేట, వీరాపూర్, ఒడిపిలవంచ జీపీలు(జనరల్ మహిళ), గుండ్రాత్‌పల్లి(బీసీ జనరల్), ఇబ్రహీంపల్లి (బీసీ మహిళ), మద్దులపల్లి జీపీ(ఎస్టీ జనరల్), కొత్త పల్లి(ఎస్టీ మహిళ)గా ఖరారు అయ్యాయి.
- గణపురం : మండలంలో 17 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. గణపురం, చెల్పూరు మేజర్ గ్రామపంచాయితీలు (జనరల్ మహిళ), అప్పయ్యపల్లి (ఎస్సీ జనరల్), బస్వరాజుపల్లి (బీసీ మహిళ) బద్దారం (బీసీ మహిళ), బుర్రకాయలగూడెం (జనరల్), ధర్మరావుపేట (బీసీ జనరల్), గాంధీనగర్ (ఎస్సీ జనరల్), గొల్లపల్లి (జనరల్), కర్కపల్లి (ఎస్సీ మహిళ), కొండాపూర్ (జనరల్ మహిళ), లక్ష్మారెడ్డిపల్లి, మైలారం, పరుశురాంపల్లి (జనరల్), నగరంపల్లి (జనరల్ మహిళ), సీతారాంపూర్ (ఎస్టీ), వెంకటేశ్వర్లపల్లి (బీసీ జనరల్)గా కేటాయించారు.
- టేకుమట్ల : మండలంలో 25 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. దుబ్యాల, ఏంపేడు, సోమన్‌పల్లి (ఎస్సీ మహిళ) పంగిడిపల్లి, రాఘవపూర్, టేకుమట్ల (ఎస్సీ జనరల్) రాఘవరెడ్డిపేట, మందరోనిపల్లి, కలికోటపల్లి (బీసీ మహిళ), ఆరెపల్లి, కుందనపల్లి, రామకిష్టాపూర్ (వి) (బీసీ జనరల్), అంకుషాపూర్, బండపల్లి, ద్వారకపేట, పెద్దంపల్లి, రామకిష్టాపూర్ (టి), వెంకట్రావుపల్లి (జనరల్ మహిళ), ఆశిరెడ్డిపల్లి, భూర్నపల్లి, గర్మిళ్లపల్లి, గుమ్మడవెల్లి, సుబ్బక్కపల్లి, వెలిశాల, వెల్లంపల్లి (జనరల్)గా కేటాయించారు.
- రేగొండ : రేగొండ మండలంలోని బాగిర్తిపేట (జనరల్ మహిళ) దమ్మన్నపేఏట (ఎస్సీ మహిళ) దుంపిల్లపల్లి (జనరల్), కనిపర్తి (బీసీ (మహిళ) కొడవటంచ (ఎస్సీ జనరల్), కొత్తపల్లి బి (బీసీ మహిళ), లింగాల (జనరల్), మడ్తపల్లి (జనరల్ మహిళ) నాగుర్లపల్లి (జనరల్ మహిళ) నారాయణపూర్ (జనరల్), పెద్దంపల్లి (జనరల్), పోచంపల్లి (జనరల్ మహిళ) పొనగండ్ల (బీసీ జనరల్), ఆర్జీతండా (జనరల్ మహిళ), రంగయ్యల్లి (బీసీ జనరల్), రేగొండ (ఎస్సీ మహిళ) , రేపాక (బీసీ మహిళ) రేపాకపల్లి (జనరల్), రూపిరెడ్డిపల్లి (జనరల్), రాయపల్లి (ఎస్సీ జనరల్), తిరుమలగిరి (బీసీ జనరల్)గా కేటాయించారు.
- కొత్తపల్లిగోరి మండలంలోని బాలయ్యపల్లి (బీసీ జనరల్), చెంచుపల్లి, (ఎస్టీ జనరల్), చెన్నాపూర్ (జనరల్), చిన్నకోడెపాక (ఎస్సీ మహిళ), దామరంచపల్లి (ఎస్సీ జనరల్), గాంధీనగర్ (బీసీ మహిళ), ఇజ్జయ్యపల్లి (జనరల్ మహిళ), జగ్గయ్యపేట (జనరల్ మహిళ), కొనరావుపేట (ఎస్సీ జనరల్), కొత్తపల్లి (బీసీ జనరల్), కొత్తపల్లిగోరి (జనరల్), నిజాంపల్లి (జనరల్ మహిళ), రాజక్కపల్లి (జనరల్), రామగుండాలపల్లి (జనరల్), సుల్తాన్‌పూర్ (బీసీ మహిళ), వెంకటేశ్వర్లపల్లి (జనరల్ మహిళ)గా ఖరారు చేశారు.

మంత్రి సీతక్కకు సన్మానం


మంత్రి సీతక్కను సన్మానిస్తున్న వెంకటకృష్ణ, నాయకులు

గోవిందరావుపేట, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ములుగు జిల్లా అధ్యక్షుడిగా పైడాకుల అశోక్‌ను రెండోసారి ఎంపిక చేయడాన్ని పురస్కరించుకుని పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ ఆదివారం మంత్రి ధనసరి సీతక్కను మండల కేంద్రంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సంద ర్భంగా బాణసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. అనంతరం వెంకటకృష్ణ మాట్లాడుతూ మంచి మనసున్న అశోక్‌కు జిల్లా అధ్యక్షుడిగా మరోసారి అవకాశం ఇచ్చిన ఏఐసీసీ అగ్రనేతలు, మంత్రి సీతక్కకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికశాఖ జిల్లా అధ్యక్షుడు కొంపెల్లి శ్రీనివాసరెడ్డి, నాయకులు మద్దాలి నాగమణితోపాటు పార్టీ జిల్లా, రాష్ట్ర, మండల, గ్రామ నాయకులు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

నేడు ఏటూరునాగారంలో మంత్రి పర్యటన

ఏటూరునాగారం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): మండలంలో మంత్రి ధనసరి సీతక్క సోమవారం పర్యటించనున్నారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు, మహిళలకు చీరల పంపిణీ చేయనున్నారు.

మిర్చి రైతులను ఆదుకోవాలి

వాజేడు, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): విల్ట్ వైరస్‌తో మిర్చి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, వారిని ఆదుకోవాలని వాడబలిజ సేవా సంఘం మండల అధికార ప్రతినిధి బొల్లె ఆదినారాయణ, తుడుందెబ్బ మండల అధ్యక్షుడు తొర్రెం సంతోష్ ఆదివారం ఒక సంయుక్త ప్రకటనలో కోరారు. మండల వ్యాప్తంగా వందల ఎకరాల్లో మిర్చి పంట వైరస్‌తో నష్టపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు తగిన సూచనలు చేయాల్సిన హర్టికల్చర్ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. విల్ట్ వైరస్‌తో దెబ్బతిన్న మిర్చి పంటను సంబంధిత అధికారులు సర్వే చేసి నష్టపరిహారం వచ్చేలా కృషి చేయాలని కోరారు.

26న ధర్నాను విజయవంతం చేయాలి

గోవిందరావుపేట, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 26న ములుగు జిలా కేంద్రంలో నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ కోరారు. మండలంలోని పస్రాలో గౌరారపు చంద్రశేఖర్ అధ్యక్షతన ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం మూడు వ్యవసాయ చట్టాలను రద్దుచేసి పార్లమెంట్‌లో రైతు మద్దతు ధర చట్టం తెస్తామని హామీ ఇచ్చి మూడేళ్లయినా మద్దతు చట్టం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టలేదని అన్నారు. నూతన వ్యవసాయ ముసాయిదా చట్టం పేరుతో వ్యవసాయ మార్కెట్లను రద్దుచేసి కార్పొరేట్ శక్తులకు రైతులను అంటగడుతుందని ఆరోపించారు. 59 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా విభజించి కార్మిక వ్యతిరేక విధానాలను అనుభవిస్తుందని, ఉపాధిహామీ చట్టం నిధులను తగ్గించి ఆన్‌లైన్ పేరుతో అనేకమంది జాబ్‌కార్డులను తీసివేసి కూలీలను తగ్గించివేస్తుందని అన్నారు. ఈసమావేశంలో తెలంగాణ రైతుసంఘం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి, నాయకులు తీగల ఆదిరెడ్డి, గుండు రామస్వామి, కాప కోటేశ్వర్‌రావు, ఊకె నాగేశ్వర్‌రావు, ప్రభాకర్, సామ శ్రీనివాసరెడ్డి, అల్లెం అశోక్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

దళితులను మోసగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు జనార్దన్

ఏటూరునాగారం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు తీరని అన్యాయం చేసి, మోసగించిందని బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు వావిలాల జనార్దన్ మండిపడ్డారు. మండల కేంద్రంలోని బీజేపీ మండల పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని ఆరు గ్రామ పంచాయతీల్లో వార్డు నంబర్-1కి సంబంధించి ఒక్క ఎస్సీ రిజర్వేషన్ కూడా కేటాయించకపోవడం అత్యంత దారుణమన్నారు. గతంలో 1957 ఎన్నికల్లో సైతం గ్రామ పంచాయతీల్లో ఎస్సీలకు రిజర్వేషన్లు ఉండేవని, కాంగ్రెస్ పాలనలో ఈ ఆరు గ్రామ పంచాయతీల్లో అన్యాయం జరిగిందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో కామారెడ్డిలో ఎస్సీ డిక్లరేషన్ ప్రకటించిన కాంగ్రెస్ దానిని తుంగలో తొక్కిందన్నారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా నాయకులు గండేపల్లి సత్యం, విలుకొల్ల చక్రవర్తి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏటూరునాగారంలో సత్యసాయి జయంతి

ఏటూరునాగారం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): సత్యసాయి బాబా శత జయంతి వేడుకలను మండల కేంద్రంలోని సాయిబాబా దేవాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. దేవాలయ కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ ఆధ్వర్యంలో ఇవి జరిగాయి. ముందుగా అయ్యప్ప గురు స్వామి వసంత రమేష్, ఇతర కన్నె స్వాములచే జ్యోతి ప్రజ్వలన చేయించారు. అనంతరం కేక్ కట్ చేసి, బాబా వారి ఆశీస్సులు అందుకున్నారు. అర్చకులు దీపక్ పాండ్య ఆధ్వర్యంలో స్వామి వారికి అర్చనలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలతో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు, అయ్యప్ప స్వాములకు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి ఆయల కమిటీ చైర్మన్ బాలసాని గౌరీశంకర్, కమిటీ సభ్యులు కాత యాదగిరి, వెలగందుల మాధన్, అయ్యప్ప స్వాములు చింత మైనర్‌బాబు, జూపాక అర్జున్, మాదరి నర్సింగరావు, మేడారం పూజారి చంద కల్యాణ్, బత్తుల సమ్మయ్య, ముక్కెర భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

'రిజర్వేషన్లలో బీసీలకు అన్యాయం'

మహాముత్తారం, నవంబరు23 (ఆంధ్రజ్యోతి): సర్పంచ్ ఎన్నికల కోసం ప్రకటించిన రిజర్వేషన్లలో మండలంలోని 24 గ్రామపంచాయతీల్లో ఒక్క స్థానం కూడా బీసీలకు కేటాయించపోవడం దారుణమని అఖిలపక్షం నాయకులు ఆరోపించారు. యామన్‌పల్లి, మహాముత్తారం గ్రామాలలో వే ర్వేరుగా ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బీసీలను అణగదొక్కలనే దురుద్దేశంతో ఒక్క స్థానం కేటాయించలేదని అన్నారు. మండలంలో రిజర్వేషన్ల ప్రక్రియను పున:పరిశీలించి బీసీలకు వారి వాటా ప్రకారం స్థానాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో అఖిల పక్షం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని అన్నారు. విలేకరుల సమావేశాల్లోత టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి భాస్కరాచారి, బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ రాముగౌడ్, బీజేపీ మండల అధ్యక్షుడు పూర్ణచందర్, నాయకులు సంపత్, లింగయ్య, ఎం.డి.రఫి, నడువలిరావు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టు వృత్తి ఎంతో గొప్పది

ఎమ్మెల్సీ మధుసూదనాచారి

కృషకాలనీ, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): సమాజంలో అనేక సమస్యలకు పరిష్కారం చూపే జర్నలిస్టుల వృత్తి ఎంతో గొప్పదని, వారు ఇలాంటి లాభాపేక్ష లేకుండా ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ సేవలందిస్తారని శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి అన్నారు. జర్నలిస్టులు చేస్తున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని ఆయన ఆదివారం సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జర్నలిస్టులు కోడి గొంతెమ్మ కోర్కెలేమి కావన్నారు. ఇళ్ల స్థలాలు వారికి గౌరవ ప్రదంగా ఇచ్చే కార్యక్రమం అన్నారు. తమ ప్రభుత్వం హయాంలో ఇక్కడి 37 మంది జర్నలిస్టులకు ఇచ్చిన ఇళ్ల పట్టాలకు వెంటనే స్థలాలు చూపించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో స్థానికంగా ఉన్న కలెక్టర్, ఎమ్మెల్యే తక్షణమే స్పందించాలన్నారు.

కాంగ్రెస్ పాలనలో ఆడబిడ్డలకు ఆదరణ : ఎమ్మెల్యే గండ్ర


చిట్యాలలో చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గండ్ర

చిట్యాల, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ పాలనలో ఆడబిడ్డలకు ఆదరణ లభిస్తోందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. స్థానిక రైతువేదికలో మండలం లోని మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇందిర మ్మ చీరలను ఆదివారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమన్నామన్నారు. వారి సంక్షేమానికి అనేక పథకాలను ప్రవేశపెట్టి సమర్థంగా అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, ఏఎంసీ చైర్‌పర్సన్ గుమ్మడి శ్రీదేవి, వీవో మండల అధ్యక్షురాలు కొక్కుల ఉమ, ఎంపీడీవో జయశ్రీ, ఇన్‌చార్జి ఏపీఎం రాజేందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి. వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

- మొగుళ్లపల్లి (ఆంధ్రజ్యోతి): మహిళలు అభివృద్ధి చెందడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ఆడబిడ్డలకు చీర, సారె పెట్టడం తెలంగాణ సంప్రదాయమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని రైతువేదికలో ఇందిరా మహిళాశక్తి పథకంలో భాగంగా జరిగిన మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ చేశారు. మహిళల అభ్యున్నతే తెలంగాణ ప్రగతి అనే నినాదంతో తమ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తోందన్నారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారు లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో బాల కృష్ణ, వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీదేవి, పీఏసీఎస్ చైర్మన్ సంపెల్లి నర్సింగరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ ఎమ్డీ.రఫీ, తహ సీల్దార్ సునీత, ఎంపీడీవో సురేందర్, ఏపీఎం రమాదేవి, మం డల సమాఖ్య అధ్యక్షురాలు రమాదేవి, సీసీలు ప్రవీణ్, శ్రీనివాస్, బాబూరావు, వీవోఏలు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.
- టేకుమట్ల (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు చేతుల మీదుగా చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్ర మంలో తహసీల్దార్ విజయలక్ష్మి, మాజీ జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్, మండల ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం, జిల్లా ప్రధాన కార్యదర్శి మైనాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

జేవైహెచ్‌పీఎస్ ప్రధాన కార్యదర్శిగా శ్రీశైలం

కాటారం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండలంలోని గారెపల్లి గ్రామానికి చెందిన తొట్ల శ్రీశైలంయాదవ్ నియమితుల య్యారు. ఈ మేరకు ఆదివారం జేవైహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దేవేందర్ యాదవ్, జిల్లా అధ్యక్షుడు పంచిక మల్లేష్ యాదవ్ నియామకపత్రాన్ని అందజేశారు. యాదవ కులస్తుల హక్కులు, సమస్యల కోసం పోరాడుతానని శ్రీశైలం అన్నారు. తనపై నమ్మకం ఉంచి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు రాష్ట్ర, జిల్లా నేతలకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వెల్లడించారు.